



నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 04, ఫిబ్రవరి 2026




# ప్రచారాలకు రంగం సిద్ధం



- కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో నిలిచిన ప్రధాన రాజకీయ పార్టీలు
- స్వతంత్ర అభ్యర్థులు సైతం భారీగానే ఎన్నికల బరిలో
- తిరుగుబాటు అభ్యర్థులపై దృష్టి సారించిన నాయకగణం అదృష్టాన్ని పరిశీలించుకొనున్న అభ్యర్థులు

2 లో..

నూతనంగా ఏర్పాటు అయిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల జరుగుతాయా లేవా అన్న అనుమానాలు వ్యక్తం చేసిన రాజకీయ పార్టీలు, ప్రజల అభిప్రాయాలను పటాపంచలు చేస్తూ రాష్ట్ర ఎన్నికల అధికారులు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం జరిగింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటునుండి ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను సర్వేల మీద సర్వేలు చేసుకుని అభ్యర్థులను ఎంపిక చేసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన ప్రయత్నంతోనే కొత్తగూడెం కార్పొరేషన్ గా ఆవిర్భవించింది. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో పాల్వంచతో పాటు సుజాతనగర్ మండలంలోని కొంత ప్రాంతాన్ని కలుపుతూ 60 డివిజన్ చేయడం జరిగింది. ఆది నుంచి రాజకీయ చైతన్యం కలిగిన కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రధాన రాజకీయ పార్టీలు బలంగానే ఉన్నాయని చెప్పవచ్చు.

కొత్తగూడెం సూర్య, (మేజర్ న్యూస్)-

## కొత్తగూడెం కార్పొరేషన్ పై ఎర్రజెండా ఎగరాలి

"ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు. అభ్యర్థులకు బి ఫారాలు అందజేత"



2 లో..

## కౌజు పిట్టలు, కోరమీనుచేప ఫామ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్..



3 లో..

## ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎర్లీ చైల్డ్ రీడ్స్ అమలు

- విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి
- 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్
- పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు
- వైరా మండలం పాలడుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎర్లీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలును తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్

2 లో..



## తీర్థాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి



"జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి"

ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహాశివరాత్రి తీర్థాల జాతర నిర్వహణ
పారిశుధ్య నిర్వహణను ప్రాధాన్యతగా తీసుకోవాలి
భక్తుల కోసం అవసరమైన మేర సహాయక కేంద్రాలు ఏర్పాటు
మహాశివరాత్రి సందర్భంగా తీర్థాలలో నిర్వహించు జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



2 లో..

# ప్రచారాలకు రంగం సిద్ధం




కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఐ పార్టీలు పొత్తులో ఎన్నికల బరిలో నిలుస్తాయని గత కొంతకాలంగా ఆ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మధ్యపు చర్చోప... చర్చలు జరిగాయి. నామినేషన్ ఉపసంహరణకు గడువు దగ్గర పడుతుండడంతో నామినేషన్ వేసిన అభ్యర్థులు ఎవరికి వారు పోటీ చేసేందుకు తమకు అవకాశం లభించదేమో అని అనుమానాలు వ్యక్తం చేశారు. అయినా సిపిఐ కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు లేకుండా పోయింది. సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీని కాదని బిఆర్ఎస్ తో పొత్తుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పటికీ అభిప్రాయాలకు అవకాశం లేకుండా పోయింది. సిపిఐ కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు లేకపోవడంతో ఆ రెండు పార్టీల కు చెందిన ఆశ వాహంలో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. అయినా కాంగ్రెస్ 60 డివిజన్లకు పోటీ చేస్తుండగా, సిపిఐ టిడిపి పొత్తుతో అన్ని డివిజన్లో అభ్యర్థులను పోటీలో నిలిపింది. ఇదిలా ఉండగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్న బిఆర్ఎస్ ఒంటరిగానే బరిలో దిగుతుంది. కొన్ని డివిజన్లలో అభ్యర్థులను ఎంపిక చేయడం లో ఆశావాహుల్లో తిరుగుబాటుకు అవకాశం ఇచ్చినట్లయితే. కాగా ప్రధాన రాజకీయ పార్టీలను కాంగ్రెస్ నుంచి 195 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. సిపిఐ నుండి 83, బిఆర్ఎస్ నుండి 141, భారతీయ జనతా పార్టీ 77, సిపిఎం నుండి 5, జనసేన నుండి 15, బీఎస్పీ 6, ఫార్వర్డ్ బ్లాక్ నుండి 14, స్వతంత్ర అభ్యర్థులు 98 మంది తమల నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వర్గం సూచనలు మేరకు నియోజకవర్గ ఇన్చార్జిలుగా ఉన్న నాయకులకు 60 డివిజన్లలో ఎన్నికల బరిలో దింపేందుకు ఆయా అభ్యర్థులపై పూర్తిస్థాయి సర్వే నిర్వహించారు. సర్వేలో వచ్చిన రిజల్ట్ ప్రకారమే అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ఆ పార్టీ నాయకులు బహిరంగంగానే వెల్లడించారు. సిపిఐ టిడిపి పార్టీల పొత్తు ను కూడా ఆ రెండు పార్టీల నాయకులు అంగీకారంతోనే కుదిరిందని తెలుస్తోంది. నామినేషన్ల గడువు పూర్తి కావడంతోపాటు, ఈనెల మూడో తేదీన అడుగు కూడా పూర్తయింది. కాంగ్రెస్ పార్టీలో తిరుగుబాటు అభ్యర్థులు లేకుండా ఆ పార్టీ నాయకులు సదరు అభ్యర్థులను బుజ్జగింపులు చేసి ఉపసంహరించే ప్రయత్నం చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ లాంటి జాతీయ పార్టీ నాయకులు బలమైన అభ్యర్థుల కోసం ఉపసంహరణల రోజున ఆ పార్టీ నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులకు బీఫాంలో అందించేందుకు చివరి టైం వరకు ఆలోచించినట్లు తెలుస్తోంది. నామినేషన్ వేసిన అభ్యర్థులు ఉపసంహరణ చేసుకోవడంతోపాటు ప్రధాన పార్టీల కు చెందిన అభ్యర్థులు తమ బీఫారాలను ఎన్నికల అధికారులు అందజేయడం జరిగింది. దీంతో ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం పుట్టారు. బరిలో నిలిచిన అభ్యర్థులు తమ తమ అదృష్టాలను అంచనాలు వేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# తీర్థాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి...



**ఖమ్మం, సూర్య (మేజర్‌న్యూస్) –**

ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంగళవారం తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా తీర్థాలలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధ మయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని, గతం కంటే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలని కలెక్టర్ అన్నారు. తగినంత బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలన్నారు. జాతర సమయంలో, జాతర తర్వాత పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా ఉన్న 30 టాయిలెట్స్ బ్లాకులను రన్నింగ్ వాటర్ తో సహా అందుబాటులో ఉంచాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తీర్థాల దేవాలయం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, తప్పిపోయిన, భక్తులకు సూచనలకు మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటుచేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతరలో వసతుల కల్పనకు కలెక్టరేట్ నుండి 10 లక్షల రూపాయల చెక్కును ఆలయ ఏవో కు కలెక్టర్ అందజేశారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, తీర్థాల ఆలయ ఏవో కె. వేణుగోపాల్, విద్యుత్ డి ఇ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, సూర్య (మేజర్‌న్యూస్) –**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మండలం పాలడుగు గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను పరిశీలించారు. మూడవ, నాలుగు తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేసినట్లు, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలని, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించాలని, ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. చిన్న పిల్లలకు అందించే కోడిగుడ్డు, పోషక ఆహారం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా తహసీల్దార్ సురేష బాబు, మండల విద్యా అధికారి కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దయాకర్ రావు, రమేష్, శ్రీదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగరాలి

కొత్తగూడెం,సూర్య (మెజర్ న్యూస్)– కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగరాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికలకు సంబందించి బరిలో ఉన్న అభ్యర్థులకు స్థానిక శేషగిరి భవన్ సిపిఐ కార్యాలయం లో ఆయన మంగళవారం బి ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఈనెల 11న జరగనున్న కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా సిపిఐ తన అభ్యర్థులను ప్రకటించిందని, టిడిపి, ప్రజా సంఘాల మద్దతుతో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ప్రజాక్షేత్రంలోకి వెళుతుందని చెప్పారు. సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పూర్తిగా పార్టీ కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగానే కొత్తగూడెం కార్పోరేషన్ వ్యాప్తంగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల ముఖ్యమంత్రి, మంత్రులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నామనే భావన వద్దని, స్థానిక పరిస్థితులు, రాజకీయ సమీకరణాల్లో భాగంగానే ఈ నిర్ణయానికి వచ్చామన్నారు. గత రెండేళ్లలో కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు జరిగిందని, మారుమూల ప్రాంతాల్లో సైతం మౌళిక సదుపాయాల కల్పనకు శక్తివంచన లేని కృషి చేశామని, ఎన్నడూ జరగని అభివృద్ధి కొత్తగూడెం నియోజకవర్గంలో జరిగిందని, అనుక్షణం ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్నామని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటుతో పాల్వంచ పరిధిలో 25నం. తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయని, దీంతో ఆ ప్రాంత అభివృద్ధి శరవేగం కానుందన్నారు. కార్పోరేషన్ కాకుండా ఆనే శక్తులు కుట్రలు పన్నాయని, వారి కట్రలు, కుతంత్రాలను పటాపంచలు చేస్తూ తామిచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వం అనతికాలంలోనే కొత్తగూడెం కార్పోరేషను ప్రకటించిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, సిపిఐ అభ్యర్థులు గెలవడం ద్వారా కొత్తగూడెం కార్పోరేషన్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు దూసుపోనుందని, కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగిరేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు**



కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు సజావుగా కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం ఆయన ములకలపల్లి, అశ్వరావుపేట మండలాల్లోని పలు జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ములకలపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ప్రయోగ పరీక్షల నిర్వహణ విధానం, ప్రయోగశాలల ఏర్పాట్లు, విద్యార్థుల హాజరు నమోదు, ప్రశ్నపత్రాల భద్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం అశ్వరావుపేట మండలంలోని ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలను కూడా తనిఖీ చేసి పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. రెండవ రోజు నిర్వహించిన ప్రయోగ పరీక్షల హాజరు వివరాలను సమీక్షించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, ఉదయం నిర్వహించిన పరీక్షలలో సాధారణ విభాగానికి కేటాయించిన 1,295 మందిలో 1,263 మంది హాజరుకాగా 32 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వృత్తి విద్య విభాగానికి కేటాయించిన 1,386 మందిలో 1,207 మంది హాజరుకాగా 179 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. మొత్తం ఉదయం జరిగిన పరీక్షలకు 2,681 మందికి గాను 2,470 మంది హాజరై 211 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలలో సాధారణ విభాగానికి కేటాయించిన 880 మందిలో 861 మంది హాజరుకాగా 19 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వృత్తి విద్య విభాగానికి కేటాయించిన 1,365 మందిలో 1,308 మంది హాజరుకాగా 58 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. మొత్తం మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 2,245 మందికి గాను 2,169 మంది హాజరై 77 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, ప్రయోగ పరీక్షలు పూర్తయ్యే వరకు అన్ని పరీక్ష కేంద్రాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని కళాశాల యాజమాన్యాలను ఆయన ఆదేశించారు.

# కౌజు పిట్టలు, కోరమీనుచేప ఫామ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్..



దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు చేయూతనిస్తూ గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అన్ని విధాల ఎదిగే దిశలో మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో నాబార్డ్ ద్వారా అందించిన కౌజు పిట్టల యూనిట్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్, పశువర్ధక శాఖ ఏడి అమాయ్ కుమార్ లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌజు పిట్టల గుడ్లను పొదిగించటం పిల్లలను పెంచడం లాంటి ప్రక్రియను పిట్టల పెంపకదారులు కృష్ణవేణి ప్రసాద్ దంపతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ జితేష్ వి పటేల్ మాట్లాడుతూ ఇప్పటికే ఈ యూనిట్ ద్వారా జిల్లాలో వివిధ మండలాలలో కౌజు పిట్టల పెంపకం పై ఆసక్తి కలిగిన మహిళా సంఘం సభ్యులకు పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే రాబోయే రోజుల్లో మరింత ఉత్పత్తిని పెంచి సంఘ సభ్యులు ఆర్థికంగా ఎదగాలన్నారు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్రాల ప్రతిపాదనను తయారుచేసి నాబార్డ్ ద్వారా దరఖాస్తుదారులకు అందజేయాలని ఏపీఎం సంతోష్ కుమార్ కు సూచించారు. అనంతరం లింగాలపల్లి గ్రామంలో చాపా బాలకృష్ణ అనే గిరిజన రైతు ఉదయ్ ఆక్వా ద్వారా ఏర్పాటుచేసిన కొరమీను చేపల యూనిట్‌ను పరిశీలించారు. ఈ దిశలోనే గిరిజన రైతు బాలకృష్ణ తన ఫామ్ ఆయిల్ తోటలో ఎటువంటి క్రిమిసహారిక మందులు మందులు వాడకుండా ఘన ద్రవ జీవామృతాల ద్వారా పామాయిల్ సాగును చేస్తూ అధిక దిగుబడులు సాధించడంతో కలెక్టర్ జితేష్ వి



పటేల్ గిరిజన రైతు బాలకృష్ణను అభినందించారు. అతని ఆసక్తిని గమనించిన కలెక్టర్ సర్ఫ్ ద్వారా సమీకృత ప్రకృతి వ్యవసాయం చేయవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి, గ్రామ సమైక్య సభ్యులు, స్థానిక సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఇల్లెందు మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు పెద్దపీట

- ఎలాంటి మచ్చలేని కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిక చేసాం
- ఓట్లు వేసి గెలిపించండి
-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బిసి అభ్యర్థులకు పెద్దపీట వేశామని, నీతి, నిజాయితీ, ఎలాంటి మచ్చలేని అభ్యర్థులను ఎంపిక చేసామని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. 24 వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థులకు బి ఫామ్ లు అందజేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పట్టణ ప్రజలు ఓట్లు వేయాలని సూచించారు. దేశంలో చేతి గుర్తు ప్రజలకు ఒక వరమని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఇబ్బందులను గుర్తించేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తే అభివృద్ధి విషయాన్ని తనకు వదిలేయమని, ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయల నిధులను తెచ్చే బాధ్యత తనదేనని అన్నారు. ఈ సందర్భంగా 24 వార్డుల్లో కాంగ్రెస్ బి ఫామ్ ఇచ్చిన అభ్యర్థుల పేర్లను ఆయన వినిపించారు. ఒకటవ వార్డు అభ్యర్థిగా ఎర్ర సంగి వెంకన్న, రెండవ వార్డు దొడ్డ కిరణ్ మిత్ర, మూడవ వార్డు అజ్మీరా వంశీ, నాలుగో వార్డ్ ఎండి కుశుబు, ఐదవ వార్డ్ చల్లా విజయభారతి, ఆరవ వార్డు రాధా కోరి, ఏ డవ వార్డు గోపగాని రాజు, ఎనిమిదవ వార్డు రేఖ స్వరూప, 9వ వార్డు గందే పద్మ, పదో అవార్డు మెరుగు కార్తీక్, 11వ వార్డు మొగిలి లక్ష్మి, 12వ వార్డు రంప రమ్య, 13 వ వార్డు మడుగు సాయి సుధారాణి, 14వ వార్డు నేరేడు ఉపేంద్ర, 15వ వార్డు కోరి సోనీ భాయ్, 16వ వార్డు ఉల్లెంగ విజయలక్ష్మి,17వ వార్డు పెండ్యాల రాజు, 18వ వార్డు నరేంద్రుల కృష్ణకుమారి, 19వ వార్డు పత్తి స్వప్న, 20వ వార్డు మహమ్మద్ జాఫర్, 21వ వార్డు నీలపు రమేష్, 22వ వార్డ్ అంకపాక నవీన్ కుమార్, 23వ వార్డు కొండపల్లి సరిత, 24వ వార్డు సిహెచ్ శృతి . ఈ విలేకరుల సమావేశంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎస్ కే జానీ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు మేదరి నిర్మల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంక్ మేనేజర్ ని సన్మానించిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు



దమ్మపేట,సూర్య (మేజర్‌న్యూస్) – నూతనంగా డిసిసి బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన రూపవతిని స్థానిక మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, మాజీ కో–ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ చిన్న శెట్టి సత్యనారాయణ మంగళవారం బ్యాంకులో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న బ్యాంకు సేవలను మరింత విజయ పదంలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ క్రమంలోనే నూతన బాధ్యతలు స్వీకరించిన బ్యాంకు మేనేజర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, చిన్న శెట్టి సత్యనారాయణ, గోపవరపు వంశీ, దారా పాపారావు, పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డికి ఘన సన్మానం



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, ఐఏఎస్ ప్రవీణ్ కుమార్ ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డిని ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో సేంద్రియ వ్యవసాయ సాగు విధానాన్ని చేపట్టి తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు పొందే విధానాన్ని రైతులకు తెలియజేస్తూ వివిధ రకాల పంటలను సాగు చేస్తూ ఆదర్శ రైతు గాధ నర్సిరెడ్డిని ఆదర్శవంతంగా తీసుకోవాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో గోఆధారిత సహజ వ్యవసాయ సాగు విధానాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు.

# అక్రమ పశువుల రవాణాపై కేసు నమోదు - సీఐ అశోక్‌రెడ్డి






అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు నుంచి తెల్లవారుజామున అక్రమంగా టాటా ఏసీలో తరలిస్తున్న 7 పశవులను అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే మణుగూరు పట్టణానికి మహమ్మద్ హైమద్, ఎండీయాకుబ్ పాషా,కల్లూరు చెందిన షేక్ అజ్మత్ ఒక వ్యక్తి కలిసిఆటోలో పశువులను తరలిస్తున్నట్లు తరలిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా తరలిస్తున్న పశువులనుపోలీసులు స్వాధీనం చేసుకుని పాల్వంచ గోశాలకు తరలించారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు. గోవులను అక్రమంగా కళేబరాల కోసం తరలించిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## –ఐటీడీఏ పిఓ బి రాహుల్





బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– మారుమూల గిరిజన గ్రామాల నిరుపేదలైన గిరిజనులు సిహెచ్ సి ఆసుపత్రికి వస్తూ ఉంటారని వారి పట్ల డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి అన్ని రకాల టెస్టులు నిర్వహించి వైద్య సేవలు అందించాలని, గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పేర్కొన్నారు. మంగళవారం బూర్గంపాడు ప్రభుత్వ సిహెచ్ సి వైద్య శాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి లేబరేటరీ, ఆపరేషన్ థియేటర్, గర్భిణీ స్త్రీల కాన్పుల గది, అవుట్ పేషెంట్ల గది, అల్ట్రా సౌండ్ స్కానింగ్ గది, మందులు నిలువచేసే గది, కొత్తగా నిర్మాణం చేపడుతున్న సిహెచ్సి పనులను పరిశీలించి, రోగులకు అందుతున్న స్కానింగ్ సేవలు, అవుట్ పేషెంట్లు, ఇన్ని పేషెంట్ల, స్టోర్ రూమ్ లో ఉన్న మందుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి అవుట్ పేషెంట్లను మరియు వార్డులలో వైద్య సేవలు పొందుతున్న పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలనుండి వివిధ రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తూ ఉంటారని, వారికి సరైన వైద్యం చేసి మందులు అందజేయాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుండి అంబులెన్స్ లో తీసుకొని రావాలని, డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది లేనిది పరిశీలించి, తల్లితోపాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలో పనిచేసే సిబ్బంది గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్తలు తీసుకొని వారికి నెలసరి చికిత్సలు ఏ విధంగా తీసుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణం మార్పు వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సిహెచ్ సి ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండాలని, ఆస్పత్రికి వచ్చే రోగులను ఆస్పత్రిలోనే వైద్య సేవలు అందించాలని, వివిధ రకాల టెస్టుల కోసం పేషెంట్లను ఎవరిని ప్రైవేట్ ల్యాబ్ లకు పంపించకూడదని, ఎవరైనా పేషెంట్లు ప్రైవేట్ ల్యాబ్ లలో టెస్టింగులు నిర్వహించినట్లు తన దృష్టికి వస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అలాగే ఆసుపత్రి పరిసరాలు, వార్డులు ప్రతిరోజు శుభ్రంగా ఉంచాలన్నారు. రూ 2 కోట్ల 70 లక్షలతో నిర్మాణం చేపడుతున్న కొత్త సి హెచ్ సి పనులలో వేగవంతం చేసి వర్షాకాలం వచ్చేసరికి కొత్త భవనంలో సిహెచ్సి నడిచే విధంగా చూడాలన్నారు. అనంతరం బూర్గంపాడు హుడ్ యార్డ్ లోని జిపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలను ఇతర అంశాలను విద్యార్థుల చేత బోర్డుపై వ్రాయించి దానికి సంబంధించిన తాత్పర్యాలు పిల్లలను అడగగా వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలు విద్యార్థులు సరిగా చెప్పకపోవడం ఉపాధ్యాయుల పనితీరు ఎలా ఉందో అర్థమయిపోతుందని, ఈ నెలలో మరల ఈ పాఠశాలను సందర్శిస్తానని ఈ లోపల పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని ప్రతి పదాలు, గుణకారాలు, భాగాహారాలు, చతుర్వేదికలు అన్ని పిల్లలు చెప్పే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని, లేనియెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆశ్రమ పాఠశాలను సందర్శించి పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులందరినీ పరీక్షలు సక్రమంగా రాసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, పర్యవేక్షకుడు ముక్కంటి ఈశ్వరరావు, డాక్టర్లు అనిత, నిషార్ సిహెచ్సి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3వ సారి జాతీయ స్థాయి రేజ్లింగ్ లో నవీన్



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో మారుముల గిరిజన గ్రామం మామిళ్ళావాయి నుండి జాతీయ స్థాయి క్రీడాకారునిగా గుర్తింపు ప్రస్తుతం జనవరి 28న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ట్రైబల్ సెలక్షన్ రేజ్లింగ్ లో కేటగిరి 125 ఫ్రిస్టైల్ క్రీడాకారునిగా పాల్గొని ప్రత్యార్థిని ఓడించి విజేతగా నిలిచి జాతీయ స్థాయి రెజిలింగ్ క్రీడాలకు తెలంగాణ నుండి నవీన్ ఎంపిక చెయ్యడం జరిగినది. విషయం తెలుసుకొని స్థానిక ఆదివాసి జేఏసీ కమిటీ నవీన్ స్వగ్రామం లో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెలితే నవీన్ కు చిన్న వయస్సు నుండి క్రీడలపట్ల ఆశక్తి ఎక్కువ ఉండి స్కూల్ స్థాయిలో కబడ్డీ ఆడేవాడు క్రమంగా తన శరీర దృఢత్వాన్ని గుర్తించిన ఏ. హెచ్. ఎస్ ఉప్పుసాక ఉపాధ్యాయురాలు పి.డి నాగప్రత్యూష రెజిలింగ్ క్రీడలకు ప్రోత్సాహం చెయ్యగా రాష్ట్ర స్థాయిలో మొదటిసారి పాల్గొన్నారు పట్టువదలకుండా తన చదువును కొనసాగిస్తూ ఇంటర్మీడియట్ చదువుకుంటూ తెలంగాణ రాష్ట్ర స్థాయి రేజ్లింగ్ ఓపెన్ కేటగిరి లో రెండుసార్లు పాల్గొన్నారు. తరువాత డిగ్రీ చదువును ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం లో చేస్తూ ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య ప్రోత్సాహంతో ఆల్ ఇండియా ఇంటర్ యూనివార్సిటి టోర్నమెంట్ లో హరియానా విజేతగా నిలిచి మొదటిసారి జాతీయ స్థాయిలో ఎంపిక రెండవ సారి శివాజి యూనివార్సిటీ మహారాష్ట్ర క్రీడాల్లో విజేతగా నిలువడం విశేషం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు కల్లూరి నరసింహారావు, ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్, తుడుందెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను, సర్పంచ్ మడకం ములమ్మ, పంచాయతీ సెక్రటరీ కోడి నరేంద్ర, జేఏసీ నాయకులు చింత వెంకటేశ్వర్లు, కొంద్రు రాజు, తాటి నాగరాజు, సోయం నాగేశ్వరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## 25వ డివిజన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా "కేకే "

### –గెలుపు నాదే' అంటూ ధీమా



కొత్తగూడెం సూర్య,( మేజర్ న్యూస్ )– కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కనుగుంట్ల శ్రీనివాస్(కే కే) మంగళవారం అధికారికంగా పార్టీ బీఫామ్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో తన విజయం ఖాయమన్నారు. తనకు పోటీగా నిలిచే వారు ఎవరూ లేరని తెలిపారు. బీఫామ్ స్వీకరణ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, 25వ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కనుగుంట్ల శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా అసెంబ్లీ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు



కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం స్థానిక ప్రకాష్ స్టేడియం గ్రౌండ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పి సీఈఓ, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) నాగలక్ష్మి, డివైఎస్ఓ పరంధామ రెడ్డి హాజరయ్యారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు అసెంబ్లీ స్థాయిలో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఎస్జిఎఫ్ సెక్రటరీ నరేష్, డివైఎస్ఓ ఆఫీస్ సిబ్బంది పులి, లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కృష్ణయ్య, బాలాజీ, లీల, మధురవాణి, వివిధ క్లస్టర్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సత్యనారాయణను పరామర్శించిన టీఆర్ఎస్ నాయకులు



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్లో గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మర్రి మల్లారెడ్డి, పాటిమన్మథ రెడ్డి రామగిరి సాంబయ్య, శివారపు డాక్టర్ బాబు, పాయం సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని ఐలాపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య హాజరై క్రీడలను ప్రారంభించారు. మండల స్థాయిలో ఖో–ఖో, కబడ్డీ,వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడల ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీ నుండి నియోజకవర్గస్థాయిలో ఈ క్రీడలు కొనసాగుతాయని తెలియజేశారు. నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయికి జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయికి క్రీడాకారులను ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు వీరన్న,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, సర్పంచులు స్వప్న,నాగ కుమారి,అనిత, అలివేలు,భాగ్యలక్ష్మి, శోభారాణి,విజయలక్ష్మి, సింధుజ,ఉమామహేశ్వరి, మద్దెల సమ్మయ్య, వాగబోయిన చంద్రావు, వెంకటేష్,ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# విజయం మనదే - ఎమ్మెల్యే మట్ట

- సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలియచేయండి.

- కాంగ్రెస్ పార్టీ వార్డ్ అభ్యర్థులకు బి ఫాం అందజేసిన ఎమ్మెల్యే మట్ట.





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నాడు సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించి వారికీ బి ఫార్మ్ అందజేసినా వారు 1 వ వార్డు మట్టా ప్రసాద్,2 వ వార్డు నాయుడు రాధిక, 3 వ వార్డు బొంతు సుమల,4 వ వార్డు షేక్ మౌలాలి ,5 వ వార్డు షేక్ అకీమ్ పాషా ,6 వ వార్డు తోట సుజల రాణి, 7 వ వార్డు మహమ్మద్ నసీమా ,8 వ వార్డు బండారు శరత్ చంద్ర,09 వ వార్డు జగన్నాదం శ్రీను,10 వ వార్డు మట్టా దేవజ్యోతి , 11 వ వార్డు ఎస్కే నాగుల్ మీరా, 12 వ వార్డు సింగపావు నాగలక్ష్మి,13 వ వార్డు ఉప్పు నాగమణి,14 వ వార్డు పింగళి శామ్యూల్,15 వ వార్డు దూదిపాళ్ల రాంబాబు,16 వ వార్డు జొన్నలగడ్డ శ్రీనివాసరావు,17 వ వార్డు చావా స్వరూపా రాణి,18 వ వార్డు పర్సా మానస,19 వ వార్డు కర్నాటి విజయ కుమారి,20 వ వార్డు మహమ్మద్ కమల్ పాషా,21 వ వార్డు మందపాటి ప్రభాకర్ రెడ్డి ,22 వ వార్డు మహమ్మద్ రహానా బేగం,23 వ వార్డు విరివాడ అపర్ణ గా నిలిచినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి , రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు భారీ విజయంతో గెలవాలని, ప్రజల ఆశీస్సులతో, ప్రభుత్వ సంక్షేమ పథకాల దీవెనలతో సత్తుపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని 23 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవబోతున్నారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల ధర్నాకు పిలుపు!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఈనెల 5వ తారీఖున ఉపాధ్యాయుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి ఆర్ టి యు టీఎస్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు ఉపాధ్యా య లను కోరారు. మహా ధర్నా పోస్టర్లను మండల విద్యాశాఖ అధికారి జి వెంకట్ గారిచే ఆవిష్కరించిన సందర్భంగా గుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్వీ సు లో ఉన్న ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిఎఫ్ నుండి లింగా నాయక్, పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పి రాములు , టి వెంకన్న ఎన్ వెంకన్న యుటిఎఫ్ నుండి జె సత్యం, మోహన్ రావు వివిధ సంఘాల నాయకులు మురళీధర్ రెడ్డి, డి సత్యం ,నాగేశ్వరరావు నరేష్ ,రాజకుమారి తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 3 :**
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్(TUCI) ఇండియా ఆధ్వర్యంలో కల్లూరు లో సమ్మె పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. అందులో భాగంగా టి యు సి ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న మాట్లాడుతూ భారత దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడి దారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్పులు చేస్తూ కార్మికుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోషిపెట్టటానికి , కార్మికుల మెడకు ఉరితాడు బిగించడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నద నీ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా హమాలి సంఘం అధ్యక్షులు కె పుల్లారావు,కల్లూరు మండల హమాలీ సంఘం అధ్యక్షులు భాజీని సత్యం, అంజన్ రావు, మాధవరావు, పరిగడుపు పిచ్చయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

- పోస్టర్ ఆవిష్కరణ టి యు సీ ఐ.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఈనెల 12న దీక్షవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయ ప్రదం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్(పి యస్ సి డబ్ల్యూ యు-టీ యు సి ఐ అనుబంధం) ఆధ్వర్యంలో సింగరేణి కిష్టారం ఓసి, సింగరేణి కోటర్స్, ప్రచారం నిర్వహించి సమ్మె పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిఎస్ సి డబ్ల్యు యు రాష్ట్ర కోశాధికారి సి వై పుల్లయ్య కొత్తగూడెం రిజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ ల అమలను రద్దు చేయాలని, కనీస వేతన వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెలో జాతీయ కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు పిలుపునివ్వడం జరిగిందని వారు అన్నారు. బొగ్గు రంగంలో కాంటాక్ట్ కార్మికుల పోరాడు సాధించుకున్న హైపర్ కమిటీ వేతనాలను సింగరేణిలో అమలు చేయడంలో కేంద్ర బొగ్గు మంత్రుత్వ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, గత నాలుగు సంవత్సరాల నుంచి పెంచాల్సిన కనీస వేతనాలను నేటికీ కేంద్ర ప్రభుత్వం పెంచలేదని పిఎఫ్ బోనస్ ఈఎస్ఐ సీలింగ్ విధించి అందరికీ అందకుండా చేసిందని వారు అన్నారు. సింగరేణి అభివృద్ధిలో కీలకపాత్ర పోస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడంలో కోల్ ఇండియా ఒప్పందాలు కార్మిక చట్టాలు చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ కారణంగా ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటలకు పని దినాన్ని అమలు చేయడానికి అవకాశం కల్పిస్తుందని ఓటి వేతనాన్ని రద్దు చేయడం జరుగుతుందని 50 మంది కన్నా తక్కువ మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉంటే కాంట్రాక్టు లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని అంటే సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు ఎటువంటి చట్టబడ్డ హక్కులు ఉండవని ఇలా అనేక రకాలుగా హక్కులను అవకాశాలు ను మొత్తం రద్దు చేసే విధంగా ఈ కొడ్స్ ఉన్నవని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, గణేష్, రమేష్,అనిల్, వెంకటేశ్వర్లు, నాగమణి, శికన్య, చిట్టెమ్మ, మరేశ్వరి స్వాతి, జరమ్మా, తదితరులు పాల్గొన్నారు.

## 5న ఉపాధ్యాయ సంఘాల ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐజెసిటిఓ ఆల్ ఇండియా జాక్ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశంలోని ఉపాధ్యాయ సంఘాలు చేయనున్న ధర్నా వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఖమ్మం లోని పిఆర్‌టియు కార్యాలయంలో ఈ పోస్టర్‌ను ఏఐఎఫ్‌టిఓ జాతీయ ఉపాధ్యక్షులు చిత్తలూరు ప్రసాద్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, మాజీ అధ్యక్షులు వై వి, నాయకులు రాయల నరసింహారావు, తాళ్లూరు చంద్రశేఖర్, లింగం సతీష్, గుర్రం కేశవరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరచిన సీ పీ ఐ పార్టీ అభ్యర్థి దామాల ను గెలిపించండి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 3 :**
మున్సిపాలిటీలో సిఎ ి ఐకి కోఆప్షన్ ఇచ్చే ఒప్పందం. డాక్టర్ దయానంద్ 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్కు సిపిఐ పార్టీకి పొత్తు కుదిరినట్లు డాక్టర్ దయానంద్ తెలిపారు. పొత్తులో భాగంగా సిపిఐ కి కోఆప్షన్ సభ్యులు ఇచ్చే హామీతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలిపారు .పసుమర్తి చందర్రావు ఇంటి వద్ద జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొంగులేటి ప్రసాదరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి 16వ వార్డు కౌన్సిల్ మెంబర్ అభ్యర్థి సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామల రాజు గెలిపించాలని ఈ సమావేశంలో ప్రకటించారు. కార్యక్రమంలో ఉబ్బన దేవదాస్ జనార్ధన్ పెద్ద పోయిన శీను మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లాది వాసు ని పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
ప్రమాదవశాత్తు కింద పడి గాయపడ్డ మధిర ప్రముఖులు మల్లాది వాసుని ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ ,బి ఆర్. ఎస్. మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు మంగళవారం మల్లాది వాసు నివాసానికి వెళ్లిన ప్రమాద వివరాలు, ఆరోగ్య పరిస్థితి అడిగి పరామర్శించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఈ పరామర్శ ప్రాధాన్యత సంతరించుకుందిఈ కార్యక్రమం లో ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యమా? రౌడీ రాజ్యమా?

- ఓటమి భయంతోనే కిడ్నాప్ పర్వం.. ప్రతిపక్షాల పిరికిపంద చర్య.
- టైం దాటాక అభ్యర్థి మాయం.. ఇది ప్రజాస్వామ్య ఖూనీ కాదా?
- దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోండి.. కిడ్నాపులు కాదు!
-కూటమి కుట్రలు సాగవు.. ఆ అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించాలి.
-నామినేషన్ల ఉపసంహరణ తర్వాత బీజేపీ అభ్యర్థి కిడ్నాప్
-కాంగ్రెస్, కమ్యూనిస్ట్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజం.

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఓటమి భయంతో ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కిడ్నాప్ రాజకీయాలకు తెరలేపాయని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్, తోక పార్టీలైన కమ్యూనిస్టులు, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై బీజేపీని ఎదుర్కోలేక నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అసలేం జరిగిందంటే..**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో భారతీయ జనతా పార్టీ తరపున నిలబడిన అభ్యర్థిని, నామినేషన్ల ఉపసంహరణ గడువు (మధ్యాహ్నం 3 గంటలు) ముగిసిన తర్వాత ప్రత్యర్థి పార్టీల నాయకులు బలవంతంగా కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని నెల్లూరి ఆరోపించారు. మా నాయకుల సమక్షంలో ఉన్న అభ్యర్థిని టైం దాటిన తర్వాత ఎత్తుకెళ్లడం రౌడీ రాజ్యానికి నిదర్శనమన్నారు. కుటుంబ సభ్యులను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి విత్ డ్రా చేయించుకోవాలని చూడటం హేయమైన చర్య అని ఆయన దుయ్యబట్టారు.

**దమ్ముంటే ప్రజల్లో తేల్చుకోండి..**

"మీకు దమ్ముంటే ప్రజాస్వామ్యయుతంగా ప్రజల దగ్గరికి వెళ్లి, వారి ఆశీర్వాదంతో గెలవాలి తప్ప.. ఇలా అభ్యర్థులను కిడ్నాప్ చేసి కాదు," అని నెల్లూరి సవాల్ విసిరారు. నైతికంగా బీజేపీ ఇక్కడ గెలిచిందని, అభ్యర్థులను మాయం చేసినంత మాత్రాన ప్రజాభిమానాన్ని మాయం చేయలేరని స్పష్టం చేశారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే బీజేపీ



కార్యకర్తలు ఇటువంటి బెదిరింపులకు లొంగరని హెచ్చరించారు.

**ఎన్నికల సంఘానికి ఫిర్యాదు..**

ఈ ఘటనపై పోలీసులకు , రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. కిడ్నాప్ కు పాల్పడిన పార్టీ అభ్యర్థిని తక్షణమే అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును, పోటీ చేసే హక్కును కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని, దీనిపై న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ అభ్యర్థులు గెలుస్తున్నారనే భయంతోనే కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ లు ఇలాంటి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని, రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర నాయకులు, పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నున్న రవికుమార్ అధికారం చేతిలో ఉందని విర్రవీగితే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఇలాంటి గూండాయిజాన్ని ఖమ్మం ప్రజలు సహించరని ఆయన హెచ్చరించారు. అభ్యర్థులను మాయం చేయగలరేమో గానీ, ఓటర్ల మనసులో ఉన్న బీజేపీని తొలగించలేరని సవాల్ విసిరారు. కిడ్నాప్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, అక్రమాలకు పాల్పడిన అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించే వరకు ఎన్నికల సంఘం వద్ద, న్యాయస్థానాల్లో పోరాటం చేస్తామని అన్నారు.మీడియా సమావేశంలో ఎదటులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ సరికొండ విద్యాసాగర్ రెడ్డి, పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నున్న రవికుమార్, ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల కన్వీనర్ నగరికంటి వీరభద్రం , కోకన్వీనర్లు రవి రాథోడ్,రజిని రెడ్డి, జిల్లా కోశాధికారి కొనతం లక్ష్మీనారాయణ, ఏదులాపురం మున్సిపాలిటీ నాయకులు కోటమ్మర్థి సుదర్శన్, సాగర్, శాసనాల సాయిరాం, ధాన్య నాయక్ , నున్న వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగరాలి- సండ్ర

- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బి ఫార్మ్‌లు అందజేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మంగళవారం నాడు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య బి ఫార్మ్‌లు అందజేసినారు.సండ్రా మాట్లాడుతూ సత్తుపల్లిలో గత బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తుంచుకున్నారని, మరోసారి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగరేలా కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి వార్డులో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, సత్తుపల్లిని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

**సత్తుపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ మరియు సీపీఎం బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థుల వివరాలు**

వార్డు 1 మరుతి సూరిబాబు ,2 వీరపనేని రాధిక ,3 కుసంపూడి మాధురి,4 షేక్ కరీముల్లా ,5 కొనేటి అనురాధ ,6 చిన్నంశెట్టి



రాజ్యలక్ష్మి ,7 రామిశెట్టి రాజేశ్వరి,8 షేక్ చాంద్ పాషా ,9 పూజాల రవి,10 అరేపుల ఆనంద రావు, 11 జాన్ మొహమ్మద్ మిర్జా,12 జొన్నలగడ్డ లత,13 గుంజా పెదమంగా , 14 కుసంపూడి మహేష్ ,15 అక్షింతల వెంకటరమయ్య ,16 అడ్డంకి అనిల్ కుమార్ , 17 కోతూరు తులసి ,18 తూతా లక్ష్మి కుమారి ,వార్డు -- 19 : పాకలపాటి లక్ష్మి (సి పి ఐ హెమ్,20 బెల్లంకొండ రాము ,21 మల్లూరు అంకమ్మ రాజు, 22 మాటూరి భవాని, 23 షేక్ సహీరా బేగం వీరికి బీఫామ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జీలు, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మె దిశగా ఆశా వర్కర్లు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని బోనకల్ మండల ఆశా వర్కర్ల సంఘం మంగళవారం మండల ప్రాథమిక వైద్యాధికారి డా. స్రవంతికి సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ తమకు కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె నోటీసు అందించిన వారిలో సరోజిని, మరీదు లీలావతి, వేల్పుల యశోద, నారాయణమ్మ, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.



# 7 వార్డ్ రాజీవ్ నగర్‌లో దూసుకు పోతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డ్ రాజీవ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నసీమా షరీఫ్ ప్రచారంతో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు వివరిస్తూ గడప గడప కు వెళ్లి ఓటర్లు ను కాంగ్రెస్ పార్టీ కి ఓటేసి గెలిపించమని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదప్రజలకు మేలు చేస్తుందని. ఇప్పటికే ఎన్నో పథకాలు అమలు చేస్తుందని. మున్సిపల్ ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ నీ ఆదరించి గెలిపించాలని కోరుతున్నారు. ప్రచారం లో నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీ-ఫామ్ అందజేత

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**





మధిర మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కీలక ఘట్టాన్ని పూర్తి చేసింది. మంగళవారం పార్టీ అభ్యర్థులకు బీ-ఫామ్‌లను అందజేశారు. ఈ బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు వెంటనే ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించాలని పార్టీ పెద్దలు సూచించారు. ప్రభుత్వ ప్రజారంజక పాలనను, అమలు చేస్తున్న గ్యారంటీలను వివరించి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. దీంతో మధిర మున్సిపల్ కోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రచార పర్వం ఊపందుకుంది.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

- సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర అన్నారు. మంగళవారం బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల రైతు వేదికలో రైతులకు మండల వ్యవసాయ అధికారి(ఏవో) పసునూరి వినయ్ కుమార్ అధ్యక్షతన ఫార్మర్ రిజిస్ట్రీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వర్ణ మాట్లాడుతూ..ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 14 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాజెక్టును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి, రైతులు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధిని మీ ముందుంచుతా

**-18వ వార్డు అభివృద్ధికి యువ నాయకుడి తొలి అడుగు**

**-కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లోనే సి పి యం పార్టీ బలపరచిన బి ఆర్ ఎస్ పార్టీ యువ అభ్యర్థి పెండకంటి రామకృష్ణ బరిలో**

**-ప్రజలకు సేవ చేయటానికి ఒక్క అవకాశం ఇవ్వండి"**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 3 :**

ఆదరించండి అభివృద్ధిని మీ ముందు ఉంచుతా ప్రజలకు సేవ చేయటానికి ఒక్క అవకాశం ఇవ్వండి అనే నినాదంతో కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో 18వ వార్డు నుంచి పెండకంటి రామకృష్ణ ప్రజల ముందుకు వచ్చారు సీపీఎం పార్టీ బలపరచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆయన ఈ ఎన్నికల బరిలో నిలవడం స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది పట్టణంలో న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేతగా సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రధాన అనుచరులు గా వ్యవహరిస్తున్న పెండకంటి రామకృష్ణ, పేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. వైద్య సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ, అవసరమైన వారికి అండగా నిలుస్తూ వచ్చిన వ్యక్తి గా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.యువకుడు, ఉత్సాహ వంతుడు అయిన రామకృష్ణ బిఆర్ఎస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటున్నారు. ప్రజల సమస్యల పై స్పష్టమైన అవగాహనతో పాటు, పరిష్కారాల పై ప్రణాళికాబద్ధమైన ఆలోచన కలిగిన నాయకుడిగా ఆయనను పార్టీ నాయకులు అభివర్ణిస్తున్నారు.18 వ వార్డులో ప్రధానంగా డ్రైనేజీ సమస్య, సీసీ రోడ్ల కొరత, మౌలిక వసతుల లోపం వంటి సమస్యలు సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. ఈ సమస్యలను



గుర్తించిన పెండకంటి రామకృష్ణ, గెలుపొం దిన వెంటనే శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇస్తున్నారు. ముఖ్యంగా పరిశుభ్రమైన డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, పేదలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల కల్పన పై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల గుర్తు కారు కారు గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేసి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు అందులో భాగంగా యువత ఉత్సాహం, సేవాభావం, అభివృద్ధి దృక్పథం కల గలిసిన నాయకుడిగా పెండకంటి రామకృష్ణను గెలిపిస్తే 18 వ వార్డుకు కొత్త ఊపిరి వస్తుందని బిఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ఆశలే తన అజెండాగా, అభివృద్ధే తన లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ యువ నాయకుడికి ఈ ఎన్నికల్లో ప్రజలు ఏ మేరకు ఆదరిస్తారో చూడాలి.

# ఆరు గ్యారెంటీ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదు

**-మధిర డివిజన్ సిపిఎం కార్యదర్శి మడిపల్లి గోపాలరావు**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల రావు విమర్శించారు. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయకుండా మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలను ఓట్లు అడిగే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని మడ్డిపల్లి గోపాలరావు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల పొట్ట కొడుతుందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ ల వలన కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం నిరంతరం పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె లో అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని



కోరారు. ఈ సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. మధిర మున్సిపాలిటీలో సిపిఎం బిఆర్ఎస్ పొత్తుతో మూడు స్థానాల్లో పోటీ చేస్తుందని ఈ మూడు స్థానాలలో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. సిపిఎం అభ్యర్థుల గెలుపుతోనే మధిర మున్సిపాలిటీలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మధిర మున్సిపాలిటీలో ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ నాయకులు గుద్దూరి వెంకట నరసయ్య, ఉప్పర శ్రీను, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, తెల్లాకుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కాదు.. అభివృద్ధే నా ధ్యేయం..

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వసంక్షేమ పథకాలు అందేలా కృషి**

**- నీతి, నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తా**

**-అన్ని రకాల పనులు అందించేందుకు ప్రత్యేక సర్వీస్**

**- బీజేపీ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**- 6వ వార్డు ఏదులపురం మున్సిపాలిటీ- హలవత్ లక్ష్మి వైఫ్ ఆఫ్ వెంకన్న**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

అధికారం కాదు.. అభివృద్ధే నాధ్యేయంగా ముందుకు వెళ్తున్నానని 6వ వార్డ్ అభ్యర్థి హలవత్ లక్ష్మి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 6వ డివిజన్లోని టెంపుల్ సిటీ రోడ్డులో మంగళవారం ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ డివిజన్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి నీతి, నిజాయితీ, నిబద్ధతతో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, జనన, మరణ, విద్యార్థి, నిరుద్యోగులకు ధృవ పత్రాలు అందించేలా కృషి చేస్తానని అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్కార్డులు, వితంతువు, వికలాంగుల పింఛన్లు అందేలా కృషి చేస్తానని, డివిజన్లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, కల్వర్టులు నిర్మించడానికి కృషి చేస్తానని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని, తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తానన్నారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సుధాకర్, గోపి, సురేష్,హర్ష, రాములు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కర్లపూడి ఇందిరాకు ఓటర్ల అండ..!

**- ఆమెకు తోడుగా పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి**

**- కర్లపూడి ఇందిరా అంటే ప్రజల్లో నమ్మకం**

**-ఏదులాపురం మున్సిపాలిటీ 17వ వార్డు**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



ఏదులాపురం మున్సిపాలిటీలోని 17వ వార్డులో సాగే బి ఆర్ ఎస్ అభ్యర్థి కర్లపూడి ఇందిరా వైఫ్ ఆఫ్ బాలకృష్ణ ఎన్నికల ప్రచారం ఓటర్లను ఆకర్షిస్తుంది. కర్లపూడి ఇందిరా అంటే తెలియని వారు ఉండరు. సహాయానికి మారుపేరుగా నిలిచిన విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం చేపట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి గెలుపుకు అండగా నిలుస్తుందని భావిస్తున్నారు దీంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు కూడా తన గెలుపుకు సహకరిస్తాయని గట్టి ధీమాతో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ముప్పావు వంతు అమలు చేయలేదని దీంతో ప్రజల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత కనిపిస్తుందని రాధిక దంపతులు భావిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గతంలో తాను ప్రతినిత్యం వహించిన 17వ వార్డు ఉత్తమ వార్డుగా అభివృద్ధి తీర్చిదిద్దుతానని ప్రకటించారు. కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్లపూడి బాలకృష్ణ, కర్లపూడి వెంకటేశ్వర్లు,పెండ్యాల నాగేశ్వరరావు, తామటి నాగేశ్వరరావు, వసంతరావు, సీలం శ్రీనివాస్, గోపి,గణేష్ కందుకూరి సతీష్,ఎస్కే హుస్సేన్ పాల్గొన్నారు.



# నేడు ఏదులాపురంలో మంత్రి పొంగులేటి రోడ్ షో

**- ఉదయం 8 గంటల నుంచి 10,11, 28,29, 30వ వార్డుల్లో పర్యటన**

**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :**



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం (రేపు) ఏదులాపురం మున్సిపాలిటీలో రోడ్ షో నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి 10,11,28,29,30వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించనున్నారు. ఆయా వార్డుల ప్రధాన కూడళ్లలో జరిగే రోడ్ షోల ద్వారా అభ్యర్థుల విజయానికి మద్దతుగా ఆయన ప్రసంగించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, వార్డు ఇన్ చార్జిలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు హక్కులు కల్పించాలి

**-12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి**

**-సమ్మె వాల్ పోస్టర్ ను విడుదల చేసిన గోపాల రావు**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**

దేశవ్యాప్తంగా అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వం హక్కులు కల్పించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల రావు డిమాండ్ చేసారు.ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్ ను గోపాలరావు ఆవిష్కరించారు.అనంతరం గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక,పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్నారని తెలిపారు.జాతీయ కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ లు సంయుక్తంగా ఫిబ్రవరి 12 న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు.29 కార్మిక చట్టాల స్థానాల్లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస హక్కులు కల్పించాలని డిమాండ్ చేసారు.విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసంహరించు కోవాలని,పేదలకు పని రోజులకు గ్యారంటీ కల్పిస్తున్న ఎంజీఎం



ఆర్ఈజీఏ చట్టాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు.పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలనే డిమాండ్ లతో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు.కేంద్ర బిజెపి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి.. వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గోపాలరావు కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్దు, కార్మికులు రాధ, స్రవంతి, స్వరూప, రమాదేవి, రజిత, శ్రావణి, సునీత, లక్ష్మి, అరుణ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ లెప్రసీపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

**-డిపిఎంఓ కృష్ణమూర్తి**

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్)-**

స్పర్శ లెప్రసీ వ్యాధిపై సమాజంలో ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయి అవగాహన ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపిఎంఓ కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం పినపాక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పర్శ లెప్రసీ వ్యాధి గురించి ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది అంటువ్యాధి అయినప్పటికీ, సరైన సమయంలో గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయం అవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం లెప్రసీకి సమర్థవంతమైన నివారణ, ఉచిత వైద్యం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉందని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ వరకు స్పర్శ లెప్రసీ సర్వే కొనసాగుతుందని,ఈ సర్వేలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వెంటనే వైద్య సలహా అందించడమే ఈ సర్వే లక్ష్యమని





వివరించారు.లెప్రసీ వ్యాధి ఉన్నవారిని తక్కువచేసి చూడకుండా, వారికి మానవీయంగా సహకరించాలని, సమాజంలో కలిసిమెలిసి జీవించేలా ప్రోత్సహించాలని డిపిఎంఓ సూచించారు. ప్రజల సహకారం ఉంటేనే వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. అనంతం౦ం కార్యక్రమంలో పాల్గొన్న ఆశా కార్యకర్తలతో లెప్రసీ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్‌తో పాటు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

-వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాలి

-వాహనాలను అకస్మిక తనిఖీ చేసిన పోలీసులు..

-సింగరేణి సీఐ నునావత్ సాగర్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి3ఈసింగరేణి మండల కేంద్రంలోని వాహనాలతానికి చేస్తున్న పోలీస్ వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలతో వాహనాలను నడపాలని అలాగే ఇప్పటికే వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాలని సింగరేణి సీఐ నునావత్ సా గర్ అన్నారు.మంగళవారం సింగరేణి మండల పరిధిలోని



కారేపల్లి క్రాస్ రోడ్ లో సింగరేణి సీఐ నునావత్ సాగర్,ఎస్ఐ బైరు గోపి ఆధ్వర్యంలో అన్ని రకాల వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక తరలిస్తున్న లారీలను తనిఖీ చేయగా ఇప్పటికే పెండింగ్ లో ఉన్న చాలానాలను సంబంధిత లారీ యజమానుచే కట్టించారు.ఈ సందర్భంగా సిఐ సాగర్ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ తో పాటు ఆర్ సి,పొల్యూషన్ ధ్రువపత్రాలు బండి వెంట ఉంచుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా డ్రైవర్ వద్ద ఉండాలన్నారు.ఎలాంటి దృవపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే సంబంధిత వాహనాన్ని సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై బైరు గోపి,పోలీస్ సిబ్బంది శంకర్,శ్రీకాంత్,కిరణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గణపారపు వీరయ్య

**ఏదులాపురం సూర్య మేజర్ న్యూస్ :**



27వ వార్డులో నివాసం ఉంటున్న సీపీఐ సీనియర్ నాయకుడు గణపారపు వీరయ్య ఇంటికి మంగళవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా గణపారపు వీరయ్య, మధుతో పాటు మరో 20 మంది సీపీఐ నాయకులకు మంత్రి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలకు మరింత ప్రాధాన్యత చేకూరింది.

# ట్రైనీ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దోసపాటి

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**



అశ్వాపురం తహసీల్దారుగా నెలరోజుల పాటు బాధ్యతలు చేపట్టిన ట్రైనీ ఐఏఎస్ అధికారి సౌరబ్ శర్మను ఎస్‌కేటీ గ్రూప్స్ అధినేత దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ పిచ్చేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, జ్ఞాపికను సమర్పించారు.తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన సౌరబ్ శర్మకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో అన్న వితరణ



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

కార్యక్రమం-ఖమ్మం జనవరి 2026:- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పసుమర్తి రామ్మోహన్రావు రాజ్యలక్ష్మి గార్ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక 36వ డివిజన్లోని దేవాలయం వద్ద సుమారు 600 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా పసుమర్తి రామ్మోహన్ రావు గారు మాట్లాడుతూ 36వ డివిజన్లోని ప్రజలు సహాయ సహకారాలతో డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వారందరి రుణం తీర్చుకోలేనిదని ఇలా వివాహ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ ప్రజలతో కలిసి భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డైరెక్టర్ తక్షణ మాజీ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు విచ్చేసి రామ్మోహన్ రావు గారి సేవా కార్యక్రమానికి అభినందనలు తెలియజేశారు మరియు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ శ్రీ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గోళ్ల రాధాకృష్ణమూర్తి మాశెట్టి వరప్రసాద్ రీజియన్ చైర్మన్ దాస శ్రీనివాసరావు జోన్ చైర్మన్ వేమిశెట్టి మోహన్ దాస్ రీజియన్ సెక్రటరీ బుర్రె పుల్లారావు వాసవి క్లబ్ ఖమ్మం అధ్యక్షులు పసుమర్తి శ్రీనివాసరావు సెక్రటరీ వెచ్చ కృష్ణ ప్రసాద్ కోశాధికారి బూర్గుల జస్వంత్ వాసవి క్లబ్ గాంధీ చౌక్ , ఖమ్మం అధ్యక్షరాలు బోనగిరి సురేఖ సెక్రటరీ వేముల లత కోశాధికారి లక్ష్మీ భవాని మరియు ఆత్మకూరు వెంకట రామారావు .ఆకుల సతీష్. మామిడాల వెంకటేశ్వర్లు. తాళ్లూరి శైలజ వెలిశాల అశ్విని ధన్వారపు వాసవి. శ్రీదేవి మరియు 36వ డివిజన్ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మానసిక వికలాంగులకు అన్నదానం



వైరా రూరల్ (సూర్య న్యూస్):-

షిలోహు స్తుతి ఆరాధన గాస్పుల్ సొసైటీ వైరా(సోమవరం)వారి ఆధ్వర్య ంలో మంగళవారం ఖమ్మం నగర పరిధిలో రాపర్తి నగర్ నందు గల మానసిక వికలాంగుల కేంద్రం నందు ఆశ్రయం పొందుతున్న సుమారు 65 మంది మానసిక దివ్యాంగులైన చిన్నా రులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు (ఇశ్రా యేల్) మాట్లాడుతూ మన బిడ్డలకే సేవలు చేయలేని ఈ రోజుల్లో ఏమీ తెలియని చిన్నారులు, వారి పనులు వారు చేసుకోలేని వారు,నడవలేని వారు,వినికిడి,చూపు లేని వారికి ప్రతిరోజు నిర్విరామంగా సేవలు అందించడం గొప్ప విషయమని,అందులో భాగంగా మా సొసైటీ ద్వారా ఒకరోజు ఇలాంటి వారికి సేవ అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించామని అన్నారు.ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ఇలాంటి వారికి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకులు,సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## 13 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఐఎన్టీయూసీ ప్రచారం



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐఎన్టీ యూసీ నాయకులు వివిధ వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ప్రచారంలో భాగంగా 13 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పు నాగమణి హనుమంతరావు గెలుపు కోసం మంగళవారం ఐఎన్టీయూసీ నాయకులు తీగల క్రాంతి కుమార్ , బిజ్జా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పలు అభివృద్ధి పనులు , పేదల కోసం ఉచిత పథకాలు సన్న బియ్యం , 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , రైతు రుణమాఫీ , మహిళలకు వడ్డీ లేని రుణాలు , ధాన్యంకు రూ.500 బోనస్ , అరులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు , వచ్చే రోజుల్లో రేషన్ దుకాణం నుంచి 08 నిత్యవసర వస్తువుల పంపిణీ , ఇళ్ల స్థలం లేని పేదలకు స్థలం కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం వంటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు , స్థానిక శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ఆశీస్సులు , నియోజకవర్గ అభివృద్ధి ఉప్పు నాగమణి హనుమంత రావు అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నట్టుగా స్థానిక ప్రజానికం భావిస్తున్నారు. ఈ సందర్భంగా తనను ఆశీర్వదిస్తే స్థానిక శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ సహాయ సహకారాలతో 13 వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభ్యర్థుల చేతికి 'బీ-ఫామ్'.. ప్రచారానికి 'శ్రీకారం'!

- ఏదులాపురం మున్సిపల్ పోరులో 'హస్తం' దూకుడు
- బీ-ఫామ్‌లు అందజేసి...అభ్యర్థులకు దిశానిర్దేశం చేసిన మంత్రి పొంగులేటి

ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :

ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీ కీలక ఘట్టాన్ని పూర్తి చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం అభ్యర్థుల చేతికి బీ-ఫామ్ లు అందజేశారు. దీంతో మున్సిపల్ కోటపై 'హస్తం' జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రచార పర్వం ఊపందుకుంది.

**గెలుపే లక్ష్యంగా గడప గడపకూ..**

బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు వెంటనే ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించాలని మంత్రి సూచించారు. "అధికారికంగా బీ-ఫామ్‌లు అందాయి.. ప్రభుత్వ ప్రజారంజక పాలనను, అమలు చేస్తున్న గ్యారంటీలను వివరించి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

**క్లీన్ స్వీప్ టార్గెట్!**



వార్డుల వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఏదులాపురంలోని అన్ని వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి చేతుల మీదుగా బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచార క్షేత్రంలోకి అడుగుపెట్టారు.

# అప్పుడు అరాచకం.. ఇప్పుడు ఆరాటం!

- నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి.. ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాదే
- గత పాలకుల నిర్లక్ష్యంపై మంత్రి పొంగులేటి నిప్పులు
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం

ఏదులాపురం సూర్య మేజర్ న్యూస్:

"అధికారంలో ఉన్న పదేళ్లు నిరుపేదల ఇళ్ల స్థలాల గురించి పట్టించుకోకుండా అరాచకంగా వ్యవహరించిన వారు... నేడు ఎన్నికలు రాగానే ఓట్ల కోసం ఆరాటపడుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 12, 13 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షోలో ఆయన పాల్గొని విపక్షాల తీరుపై నిప్పులు చెరిగారు. గత పాలకులు పేదల సొంతింటి కలను నిర్లక్ష్యం చేశారని, ఆనాడు అర్హులైన వారికి స్థలాలు ఇవ్వకుండా వంచించారని ఆయన మండిపడ్డారు.

**సొంతింటి కలను నెరవేరుస్తాం**

ఈ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రి పొంగులేటి ప్రజలకు కీలక భరోసా ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చే మంత్రిని కూడా నేనేనని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, వాటిలో ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టించి ఇచ్చే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, ఏప్రిల్ నుంచి వరుస విడతల్లో ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చే వరకు విశ్రమించనని హామీ ఇచ్చారు.

**సంక్షేమ పథకాలతో పేదల చెంతకు**





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తోందని మంత్రి వివరించారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని, వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైన్ల పనులను వేసవి లోపే పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. తనను అసెంబ్లీ ఎన్నికల్లో దీవించినట్లే, ఏదులాపురం మున్సిపాలిటీ బరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

## -15వ వార్డు అభ్యర్థిగా యాస నాగమణి శ్రీకాంత్

కల్లూరు ఫిబ్రవరి 3(సూర్య న్యూస్):



సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా యాస నాగమణి శ్రీకాంత్ కి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చి టికెట్ ఖరారు చేశారు. అభ్యర్థుల ఎంపికలో పలు సర్వేలు నిర్వహించి ఎవరికైతే ప్రజల మద్దతుందో వారికే అధిష్ఠానం టికెట్ కేటాయించినట్లు తెలియవచ్చింది. యాస శ్రీకాంత్ ఎటువంటి పదవులు ఆశించకుండానే గత కొన్ని ఏళ్లుగా తన వార్డులోనే ప్రజల అవసరాలను గుర్తించి ఎవరైన, ఏదైనా సమస్య ఉందని వస్తే కాదనకుండా తన వంతు సహాయంగా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సహకారాలతో పనులు పూర్తి చేసి ప్రజలకి సహాయం చేస్తూ వారి మద్దతు కూడగట్టుకున్నారు.కుల మతాలకతీతంగా సేవ చేయడంతో ప్రజలు యాస శ్రీకాంతును కౌన్సిలర్ అభ్యర్థిగా కోరుకుంటున్నట్లు అధిష్ఠానం దృష్టిలో ఉండడంతో మొదట్నుంచి ఆయన పేరును పరిశీలించినట్లు స్థానిక వార్డు సభ్యులు చెప్తున్నారు. ఏది ఏమైనా తన మద్దతు ఆయనకే ఉంటుందని తమ అమూల్యమైన ఓటు ముద్రతో కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించుకొని వార్డు అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా యాస నాగమణి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలకి సేవ చేశామని గుర్తిస్తే మాకు కౌన్సిలర్ గా అవకాశం కల్పించి గెలిపిస్తే 15 వార్డులోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలు మద్దతు లేకుండా ఎవరు ఏమి చేయలేరని మాకు మీ మద్దతు ఇస్తే గెలుపు ఖాయమని మీ మద్దతుకి తగిన రుణం తీర్చుకుంటానని కావున మీ మద్దతు కావాలని కోరుతున్నట్లు తెలిపారు.

# యూరియా ఇంటి వద్ద నుంచే బుక్ చేసుకోవచ్చు

**-జిల్లాలో ఎక్కడ నుంచైనా యూరియా పొందవచ్చు**

**-కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

యూరియాను రైతులు ఇంటి వద్ద నుంచే బుక్ చేసుకోవచ్చునని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో మంగళవారం మొక్కజొన్న,వరి పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.కత్తెర పురుగులో నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.వరి లో అగ్గి తెగులు నివారణ కు రైతులకు పలు సూచనలు చేశారు.పలు దుకాణాలను తనిఖీ చేసి,రికార్డులను పరిశీలించారు.అనంతరం రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూసుమంచి డివిజన్ లో 80 వేల ఎకరాలలో వరి.16,800 ఎకరాలలో మొక్కజోన్న పంటలను సాగు చేస్తున్నారని రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూసుమంచి డివిజన్లో 80 వేల ఎకరాలలో వరి 16,800 ఎకరాలలో మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వరిలో అగ్గి తెగులు,మొక్కజొన్నలో కత్తెర పురుగు పీడిస్తుందని అన్నారు.వాటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు యూరియా కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం



యాప్ ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.యాప్ వలన జిల్లాలో ఎక్కడ యూరియా అందుబాటులో ఉన్న తీసుకోవచ్చునని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే తప్పకుండా ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలని అన్నారు.డివిజన్ వ్యాప్తంగా ఉన్న 57 సొసైటీల ద్వారా రైతులకు యూరియాను సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. నానో యూరియా,డిఏపి వలన కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి.యం.రాధ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా బోణి కొట్టింది



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
తెల్దారుపల్లి గ్రామంలోని 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వర్గీయ తమ్మినేని కృష్ణయ్య సతీమణి తమ్మినేని మంగతాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు తన సమీప సిపిఎం పార్టీ అభ్యర్థి తమ్మినేని విజయలక్ష్మి, బీజేపీ అభ్యర్థి గజ్జి రజితలు తమ నామినేషన్లు ఉపసంహారించుకోగా తమ్మినేని మంగతాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటన విడుదల చేయాల్సి ఉంది.ఏకగ్రీవంగా ఎన్నికైన తమ్మినేని కృష్ణయ్య సతీమణి మంగతాయి ఈ నేపథ్యంలో తమ్మినేని కృష్ణయ్య ఇంటి వద్ద సందడి వాతావరణం నెలకుంది,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వీట్లు పంచుకుని సందడి చేశారు,ఈ సందర్భంగా తమ్మినేని మంగతాయి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆశీస్సులతో తెల్దారుపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని,తెల్దారుపల్లి గ్రామంలో మిగతా రెండు వార్డులను భారీ మెజారిటీతో గెలిపించి తమ్మినేని కృష్ణయ్యకు అంకితం చేస్తామని అన్నారు,తన విజయానికి అన్నీ విధాల సహాకరించిన తెల్దారుపల్లి గ్రామ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియజేసారు....

## మోకు దెబ్బ మండల అధ్యక్షులుగా రావుల రామకృష్ణ గౌడ్

**-ప్రధాన కార్యదర్శి గా బొడ్డు కృష్ణ గౌడ్**

**-నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు గౌడ్**



**కల్లూరు ఫిబ్రవరి02(సూర్య న్యూస్)**
కల్లూరు మండల గౌడజనుల హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ మండల అధ్యక్షులుగా రావుల రామకృష్ణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు గౌడ్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శి బొడ్డు కృష్ణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మరీదు వెంకటేశ్వర్లు గౌడ్, ఉపాధ్యక్షులుగా పానుగంటి మురళీకృష్ణ గౌడ్ ,సోషల్ మీడియా కన్వీనర్లు గుండ్ల సతీష్ గౌడ్, ముంజల నాగరాజ్ గౌడ్ ,బొడ్డు వీరభద్రం గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు గౌడ్ మాట్లాడుతు కల్లూరు మండలం లో గల గౌడ్ సోదరులు అందరూ ఐక్యంగా ఉండాలిని గౌడ్ సోదరులకు సభ్యత్వం లేని వారికీ అందరికి మోకుదెబ్బ ఆధ్యర్యంలో సభ్యత్వాలు ఇప్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మోకుదెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ దావా ముత్యాలరావు గౌడ్ పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు తెలుగు ప్రతిభా పాటవ పరీక్షలు

**-7న మండల స్థాయిలో, 13న జిల్లా స్థాయిలో నిర్వహణ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం జిల్లా తెలుగు ఫోరం ఆధ్వర్యంలో రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని మండల, జిల్లాస్థాయిలో తెలుగు ప్రతిభాపాటవ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఫోరం అధ్యక్షులు వై దేవయ్య, ప్రధాన కార్యదర్శి జి డివిఎస్ రమణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల రిక్కా బజార్ నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండల స్థాయి పరీక్షను ఈనెల 7న ఆయా మండల కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.. మండలంలో ప్రథమ, ద్వితీయ స్థాయిలో నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపవలసిందిగా కోరారు. జిల్లా స్థాయి పరీక్ష ఈ నెల 13న ఖమ్మం రిక్కా బజార్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల రిక్కాబజార్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం గౌరవాధ్యక్షులు వెంకటయ్య, సీతారామారావు, కోశాధికారి జె నాగేశ్వరావు, షఫీ, రామానుజాచార్యులు, కొండ్రు బ్రహ్మం పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ గెలుపుతోనే అభివృద్ధి

**అందుబాటులో ఉంటాం.. సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దుతాం**

**-6వ వార్డు బీర్ స్అభ్యర్థి ఇంజమ్ మాలతి వైఫ్ ఆఫ్ నరేష్**



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**
6వ వార్డు ప్రచారంలో బీ ర్ స్ దూసుకుపోతున్న పార్టీ అభ్యర్థి ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో 6వ వార్డు నుంచి ఇంజమ్ మాలతి వైఫ్ ఆఫ్ నరేష్ బీ ర్ స్ పార్టీలు బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతున్నారు ఎదులాపురం మున్సిపాలిటీ లోని 6వ వార్డులు నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం మంగళవారం నిర్వహించారు ప్రచారంలో మంచి స్పందన లభించింది. అనేక సంక్షేమ పథకాలను డ్రైనేజీ సిమెంట్ రోడ్లు మౌలిక సదుపాయాలను ప్రజలకు అందించిన అనుభవంతో ఈ ఎన్నికల్లో 6వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు. వార్డులో అందరికీ పరిచయమైన వ్యక్తిని ప్రతి మనిషిని పేరు పెట్టి పిలిచి ఆప్యాయంగా పలకరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతి బజారు నందు మహిళలు ఆమె కు అండ దండగ ఉంటామని హామీ ఇస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు లక్ష్మిని ఆశీర్వదించారు. ఈ ప్రచార కార్యక్రమంలో 6వ వార్డు ఇంచార్జ్ నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో 6వ వార్డు ముఖ్య నేతలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖురాన్ పఠనం పూర్తి.. అభినందించదగిన విషయం..

**-మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో ఖురాన్ పఠనం పూర్తి చేసిన..,-ఖతం అల్-ఖురాన్ హిఫ్జ్ విద్యార్థులను మంగళవారం ఘనంగా సన్మానించారు.**

**-జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి(డీఎండబ్ల్యూఓ) మహమ్మద్ ముజాహిద్ ముఖ్య అతిథిగా వచ్చారు.**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి, ఫిబ్రవరి 03 ఊసింగరేణి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో ఖురాన్ పఠనం పూర్తి చేసిన(ఖతం అల్-ఖురాన్..హిఫ్జ్ఊ విద్యార్థులను మంగళవారం ఘనంగా సన్మానించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి(డీఎండబ్ల్యూఓ) మహమ్మద్ ముజాహిద్ ముఖ్య అతిథిగా వచ్చి పవిత్ర ఖురాన్ పారాయణాన్ని పూర్తిచేసిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు.. బహుమతులు అందజేసి వారి కృషిని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిన్న వయస్సులోనే ఖురాన్ నేర్చుకున్న విద్యార్థులను అభినందించడం ద్వారా వారిలో ఆధ్యాత్మికతను, క్రమశిక్షణను పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు.విద్యార్థులు ఆధునిక విద్యను అభ్యసిస్తూనే ఖురాన్ కంఠస్థం చేయడం,అభినందనీయమన్నారు.ఖురాన్ పూర్తి చేయడం అనేది విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పరిగణించబడుతుందన్నారు.అంతకుముందు విద్యార్థులు ప్రాజెక్ట్ వర్క్ లో భాగంగా తయారు చేసి ప్రదర్శించిన ఆవిష్కరణలను ఆయన వీక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.సావిత్రి,అరబ్ ఉపాధ్యాయురాలు మీరా సుల్తానా,ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాణి,బోధన,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-వార్డు అభ్యర్థులకు పారదర్శకంగా ఎన్నికల గుర్తులను కేటాయించాలి,-అధికారులు ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి,-వైరా తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల అభ్యరుల గుర్తుల కేటాయింపు ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిం చాలని, నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వ హించే విధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం వైరా తహసీల్దారు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వైరా మున్సిపాలిటీ వార్డు అభ్యర్థుల బీ-ఫామ్ పరిశీలన, స్వతంత్ర అభ్యర్థుల ఎన్నికల గుర్తుల కేటాయింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ ప్రతాలు, బీ-ఫామ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవస రమైన ఏర్పాట్లు చేయాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో కలిసి పని చేసి మన జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా జరిగే విధంగా అందరు కలిసి పనిచేయాలని సూచించారు. ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల తర్వాత ఉపసంహరణ, రాజకీయ పార్టీ ల బీ-ఫామ్ పరిశీలన చాలా ముఖ్యమైన అంశమని వివరించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని, నామినేషన్ల అప్పీళ్ళ పరిష్కారం, బీ-ఫామ్ లేని అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు గా ప్రకటన, గుర్తుల కేటాయింపు పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. ఏలాంటి తొందరపాటు లేకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు.ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు.ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో వైరా తహసీల్దారు సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ గురులింగం, ఎంపీడీవో తేజావత్ సక్రియ, ఎంఈఓ వెంకటేశ్వర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లాలో యూరియా పంపిణీ ఫర్టిలైజర్ యాప్ ద్వారా విజయవంతంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనవరి, 29వ తేదీ నుండి యూరియా పంపిణీ యాప్ ద్వారా జరుగుతుందని, ఈ వారం రోజుల్లో 25252 మంది రైతులు 108721 యూరియా సంచులను యాప్ ద్వారా బుక్ చేసుకున్నారని, 87350 సంచులను కొనుగోలు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు.రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంట రకమును బట్టి, వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ వద్ద అయినా, ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చని అన్నారు. ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుందని, మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వారు, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ తెలిపారు. కౌలుదారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారో వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చని, అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుందని అన్నారు. ఈ యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి, అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తి ని నియమించడం జరుగుతుందని లేదా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి రైతులకు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. రైతులందరూ ఈ యాప్ ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. డీలర్లు, సహకార సంఘాల వారు యాప్ లో మాత్రమే యూరియా అమ్మకాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతులు తమ యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో యాప్ ను ప్లే స్టోర్లో సులభంగా డౌన్లోడ్ చేసుకోవచ్చని, తద్వారా రైతులు ఏ విధమైన ఆందోళన, శ్రమ లేకుండా తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకొని యూరియా కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. యాప్ అందుబాటులోకి రావడం ద్వారా జిల్లాలో ఏ ప్రాంతంలో ఎంత యూరియా అందుబాటులో ఉందనే సమాచారం రైతులందరికీ తెలియటం వల్ల రైతులు తమ ఇంటి వద్ద నుండే యూరియా ను బుక్ చేసుకొని 24 గంటల్లో కొనుగోలు చేస్తున్నారన్నారు. యాప్ తో క్యూ లైన్ లలో నిలబడే అవసరం లేదని, సమయం ఆదా అవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 25వ కార్పొరేటర్ గొళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు

**- సబ్బులు పేస్టులు కొబ్బరి నూనె చేతి గ్లౌజులు , వృద్ధులకు నేత చీరలు పంపిణీ**



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**
: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్న ( కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ) జన్మదిన సందర్భంగా 25వ డివిజన్ బస్తి దవాఖాన ప్రాంగణం లో స్థానిక 25వ కార్పొరేటర్ గొళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు సబ్బులు పేస్టులు కొబ్బరి నూనె చేతి గ్లౌజులు మరియు వృద్ధులకు నేత చీరలు సుమారు వందమందికి పంపిణీ చేశారు . ఇలాంటి జన్మదినా వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జీడిమెట్ల వెంకన్న , భూమా సతీష్ , యాట మహేష్ , దేవరకొండ రమేష్ , నెల్లుట్ల ఏడుకొండలు , మృదులాకర్ శీను , పంది అనిత , చింతల రేణుక , రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ గృహ లబ్దిదారులు

**-స్వప్న సాగర్ దంపతుల నూతన గృహ ప్రవేశాన్ని ప్రారంభించిన .తోట గోవిందమ్మ రామారావు**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పేదవాడి సొంతింటి కళ ఇందిరమ్మ గృహ పథకంలో భాగంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హుడై లబ్ది పొందిన స్వప్న సాగర్ దంపతులు వారి గృహప్రవేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు లను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోట గోవిందమ్మ రామారావు దంపతులు పాల్గొని నూతన గృహ ప్రవేశానికి ఏర్పాటుచేసిన రిబ్బను స్వప్న సాగర్ లతో కలిసి కట్ చేసి వారికి ప్రత్యేక



శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి వారినీ తమ కుటుంబ సభ్యులుగా సంబోధిస్తూ పుట్టింటి సాంప్రదాయంలో భాగంగా నూతన వస్త్రాలను, నగదు కానుకను అందించి ఆశీర్వదించారు. తదన ంతరం నూతన గృహ లబ్దిదారులు స్వప్న సాగర్ దంపతులు తల్లిదండ్రులతో సమానమైన తోట గోవిందమ్మ రామారావు దంపతులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేసి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోటరామారావు మాట్లాడుతూ ప్రతి పేదవాడు కూడు, గుడ్డ నీడనిచ్చే ఇల్లును కోరుకుంటారని దానితో ప్రతి పేదవాడి జీవిత ఆశయం నెరవేరుతుందని దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయి ంచిన ఇందిరమ్మ గృహాల లో



డివిజన్ నుంచి అనేకమంది పేదవారు ఉన్నప్పటికీ కొం తమందికే అవకాశం దక్కిం దని ఇంకా అనేకమంది పేద కుటుంబాలు తమ సొం తింటి కలలను నెరవేర్చుకునే దిశలో ప్రభుత్వం అధికారులకు మొర పెట్టుకుంటున్నారని ఈ విషయంపై ప్రభుత్వం తగు ఆలోచన చేసి విడతల వారిగా నైనా మిగిలి ఉన్న లబ్దిదారులు కూడా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించి పేదవాడి సొంతింటి కళను నెరవేర్చాలని మంత్రివర్యులను, అధికారులను కోరారు.ఈ నూతన గృహప్రవేశంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ యువ నాయకుడు తోట రమేష్ మైనారిటీ నాయకులు బాబా డివిజన్ బాధ్యుడు కిషన్ నాయక్, వేల్పుల శీను, చింటూ, రియాజ్ నిరంజన్, కునుపురి మహేష్, మధు, రవీందర్, లింగా రెడ్డి, ఆకుల సత్యం, రమణ,తోకల ప్రభాకర్ పాల్గొన్నారు.

# ప్రకృతి రక్షణ మనందరి బాధ్యత





-: ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా ఖమ్మం డి.ఎఫ్.ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్

**ఖమ్మం, ఫిబ్రవరి 02, 2026:**

ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం (World Wetlands Day) సందర్భంగా ఖమ్మం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వెలుగుమట్ల చెరువు వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అటవీ అధికారి (DFO) సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, IFS ముఖ్య అతిథిగా పాల్గొని, చిత్తడి నేలల పరిరక్షణ ఆవశ్యకతను విద్యార్థులకు మరియు స్థానిక ప్రజలకు వివరించారు.



**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

**గౌరవ అతిథులు:** కార్యక్రమంలో ఐఖీూ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్‌తో పాటు ఖీణూ మంజుల, ఖమ్మం టాస్క్‌ఫోర్స్ బృందం మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యార్థి చైతన్యం:** వెలుగుమట్ల్గ్గానూ పాఠశాల విద్యార్థులు ఈ క్షేత్ర పర్యటనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిత్తడి నేలల్లో ఉండే విభిన్న రకాల పక్షులు, వృక్షజాలం మరియు జలచరాల గురించి డిస్‌ప్లే బోర్డుల ద్వారా అధికారులు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ప్రస్తుత ఏడాది థీమ్ : 2026 సంవత్సరానికి గానూ "చిత్తడి నేలలు మరియు సంప్రదాయ జ్ఞానం: సాంస్కృతిక వారసత్వాన్ని ఉత్సవంలా జరుపుకుందాం" ( Wetlands and Traditional Knowledge: Celebrating Cultural Heritage ) అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

**చిత్తడి నేలల విశిష్టతపై ఐఖీూ ప్రసంగం:** ఈ సందర్భంగా DFO సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ ఈ క్రింది కీలక అంశాలను ప్రస్తావించారు: ప్రకృతి స్పాంజీలు (Natureµs Sponges): చిత్తడి నేలలు సహజ సిద్ధమైన స్పాంజీలలా పనిచేస్తాయి. ఇవి అధిక వర్షపాతం సమయంలో వరద నీటిని పీల్చుకుని, భూగర్భ జలాలను పునరుద్ధరించడమే కాకుండా వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గిస్తాయి.

**పర్యావరణ సమతుల్యత:** ఇవి అనేక అరుదైన పక్షులకు మరియు



జీవరాశులకు ఆవాసాలు. పక్షులు లేకపోతే విత్తన వ్యాప్తి జరగదని, దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**గొలుసుకట్టు చెరువుల ఘనత:** తెలంగాణ గొలుసుకట్టు చెరువుల వ్యవస్థ మన పూర్వీకుల మేధస్సుకు నిదర్శనమని, దీనివల్ల భూగర్భ జలాలు సమృద్ధిగా లభిస్తాయని పేర్కొన్నారు.

**కాలుష్య నివారణ:** చెరువులను ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలతో కలుషితం చేయకుండా కాపాడుకోవడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

**ప్రతిజ్ఞ:** కార్యక్రమం ముగింపులో, విద్యార్థులందరూ చిత్తడి నేలలను మరియు పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. వెలుగుమట్ల చెరువు పరిసరాలను పర్యావరణహితంగా తీర్చిదిద్దడంలో అటవీ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అధికారులు వెల్లడించారు.



# బయోఫ్లాక్ చేపల సాగుపై మూడు రోజుల శిక్షణ ప్రారంభం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:-**

మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ఆధ్వర్యంలో, నాబార్డ్ సహకారంతో తెలంగాణ మత్స్యకారులు, మత్స్య రైతుల కోసం నిర్వహిస్తున్న బయోఫ్లాక్ విధానంలో చేపల సాగుపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ బానోతు నాగులు నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ మత్స్య రైతులు ఆక్వాకల్చర్ రంగంలో మరింత పురోగతి సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలు, బ్యాంకు రుణాలు తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాట్లాడిన డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్, సీనియర్ మత్స్య శాస్త్రవేత్త మరియు అధిపతి, మత్స్య పరిశోధన స్థానం, పాలేరు వారు మాట్లాడుతూ, బయోఫ్లాక్ విధానంలో చేపల సాగుకు సంబంధించిన ఫ్లాక్ తయారీ, ఫీడింగ్ విధానం, నీటి నాణ్యత నిర్వహణ, వ్యాధుల నియంత్రణ వంటి అంశాలపై మూడు రోజుల పాటు రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో బయోఫ్లాక్ యూనిట్లను ప్రత్యక్షంగా చూపిస్తామని పేర్కొన్నారు. కుమారి శ్రీ బానోతు దివ్య, యంగ్ ప్రొఫెషనల్ గారు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా బయోఫ్లాక్ చేపల సాగు ప్రస్తుత పరిస్థితులను రైతులకు వివరించారు. శ్రీ బి. రవీందర్, మత్స్య శాస్త్రవేత్త గారు బయోఫ్లాక్ చేపల సాగుకు అవసరమైన




నీటి నాణ్యత ప్రమాణాలు అయిన పీహెచ్, డీఓ, అమ్మోనియా, నైట్రైట్, నీటి కాఠిన్యత, ఆల్కలినిటీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రైతుల చేతుల మీదుగా కిట్స్ ద్వారా నీటి నమూనాలను పరీక్షించారు. శ్రీ పి. శాంతన్న, మత్స్య శాస్త్రవేత్త గారు బయోఫ్లాక్ చేపల సాగుకు స్థల ఎంపిక, ఫ్లాక్ తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, మేత పోషక విలువలు, మేత యాజమాన్యంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుమారి శ్రీ బానోతు దివ్య, డాక్టర్ కె. అరుణ్ కుమార్, శ్రీ నాగరాజు (యంగ్ ప్రొఫెషనల్స్) తదితరులు పాల్గొన్నారు.

# గైగొళ్లపల్లిలో ప్రజా సమస్యల పరిశీలన

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:**



గ్రామంలో మంచినీటి మోటార్ పనిచేయడం లేదని గ్రామ ప్రజలు తెలిపిన నేపథ్యంలో సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. మోకాలు లోతు నీటిలోకి వెళ్లి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి, తక్షణమే పరిష్కా రానికి చర్యలు చేపట్టారు. అదేవిధంగా గ్రామ పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యా వ్యవస్థకు సంబంధించిన సమస్యలపై ఉపాధ్యాయులు, విద్యార్థులతో చర్చించారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను గుర్తించి సంబంధిత అధికా రులతో మాట్లాడి సమస్యను పరిష్కరిం చారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ బాదావత్ అనూష (సైదు లు), మాజీ ఉప సర్పంచ్ బాదావత్ పద్మ (లాలు), వార్డ్ మెంబర్ పిచ్చయ్య, గ్రామ సిబ్బంది గణేష్, మధు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో పోలీస్ ఉన్నతాధికారులకు డైరీలు అందజేత




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా డైరీ ని జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో సునీల్ దత్ ఐపీఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖమ్మం, అడిషనల్ డి.సి.పి అడ్మిన్ రామనుజం, అడిషనల్ డి.సి.పి లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు కమిషనరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రకళ, సి. ఐ స్వామి కిఅందజేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి నందు ప్రిన్సిపాల్ పరంజ్యోతి డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరావు వెంకటేశ్వర రెడ్డి వెంకన్న కళాశాల అధ్యాపకులు ఆచార్యులు అందరికీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టి.జీ. ఓస్ ' రాష్ట్ర అధ్యక్షులు టి.జీ. ఈ.జే.ఏ.సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు పి.ఆర్.సి హెల్త్ కార్డుకు సి.పి.ఎస్ కు సంబంధించిన అంశాల పురోగతిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్ జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు హౌస్ బిల్లింగ్ కోపరేటివ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమానికి అండగా..అటవీశాఖ

-ఇసుక లారీలకు అక్రమంగా రాజమార్గం
-అడవులపై కోర్టుకు తప్పుడు నివేదికలు
-గిరిజనుల జీవనాధారాన్ని నాశనం చేస్తున్న ఫారెస్ట్అధికారులు
-అటవీ అధికారులతో ం బహిరంగ చర్చకు సిద్ధం
-రేణుక అక్షర మహిళా మండలి సవాల్





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– గుట్ట మల్లారం నుండి కమలాపురం వరకు అక్రమంగా అడవిని నరికి, న్యాయస్థానానికి తప్పుడు నివేదికలు సమర్పించి ఇసుక లారీలు తిరగడానికి అనుమతులు తెచ్చుకున్నారని..మణుగూరు డివిజన్ అటవీ శాఖ అధికారులు బడా ఇసుక కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ అడవిని అమ్ముకోవడం సబబు కాదని రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ మండిపడ్డారు. ఐదు కిలోమీటర్లకు పైగా వందలాది మహా వృక్షాలు ఉన్న అడవిని తొలగించి సుమారు 40 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. న్యాయస్థానానికి కేవలం 30 చెట్లు మాత్రమే తొలగించామని తప్పుడు నివేదికలు సమర్పించి కోర్టును సైతం తప్పుదారి పట్టించి అనుమతులు తెచ్చుకున్నారని ఆరోపించారు. ఇది మొత్తం ఇసుక కాంట్రాక్టర్లకు రాజమార్గం ఏర్పాటు చేయడానికే జరుగుతున్న కుట్రగా భావిస్తున్నామన్నారు. అటవీ శాఖ అధికారులు అంబేద్కర్ సెంటర్‌కు వచ్చి ప్రజల ముందే బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఎంత మేర అడవిని నరికించారో సాక్షాలతో సహా నిరూపిస్తామని సవాల్ విసిరారు.దొంగ పత్రాలు సృష్టించి గిరిజనులకు అన్నం పెట్టే అడవిని, పక్షుల నివాసాలను, జంతువుల ఆవాసాలను నాశనం చేసిన పాపం అటవీ అధికారులను వెంటాడుతుందని హెచ్చరించారు.రక్షించాల్సిన వారు భక్షిస్తే వారు అటవీ రక్షకులు ఎలా అవుతారో అధికారులు తేల్చాలన్నారు. ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయిస్తామని ఇందులో భాగస్వాములైన అధికారులు, కాంట్రాక్టర్లు అందరినీ జైలుకు పంపించే వరకు రేణుక అక్షర మహిళా మండలి పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డి బోయిన రేణుక, కన్నాపురం శైలజ,దేరంగుల సుజాత, డాకూరి సౌజన్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ రెండేళ్ల పాలన లో ఒరిగింది ఏమీ లేదు

-మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను జీరో చేయాలి
-గెలిచే వారికే బి ఫామ్ లు పంపిణీ చేశాం
-సిపిఐ, సిపిఎం, మాస్ లైన్ వామపక్షాలతో ఐక్య కూటమి
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు, ఎన్నికల ఇన్చార్జి ఆర్ జె సి కృష్ణ, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ





ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్‌న్యూస్) –కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేశారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఇల్లందు ఎన్నికల ఇంచార్జ్ ఆర్ జె సి కృష్ణ, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. తమ అభ్యర్థులకు బి ఫామ్ పత్రాలు అందజేసిన అనంతరం జే కే కాలనీలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని, ఫోన్ టాపింగ్ పేరుతో కేసీఆర్‌ను సీట్ విచారించడం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు వాగ్దానం చేసిన వృద్ధులకు 4వేల పెన్షన్, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం సంగతి ఏమైందో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ చేసిన బొగ్గు స్కామ్ ను బిఆర్ఎస్ బయటపెడితే కక్ష సాధింపుగా కెసిఆర్ పై సీట్ విచారణకు కాలు దువ్వారని విమర్శించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులతో ముందుకు వెళ్తామని, ఇల్లందును అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే ఉందని, బీసీలకు 67% కౌన్సిలర్ల సీట్లు ఇచ్చి ప్రజల ఆశీర్వాదాన్ని పొందామని అన్నారు. అనంతరం బి ఫామ్ లో ఇచ్చిన భారత రాష్ట్ర సమితి అభ్యర్థుల పేర్లను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ చదివి వినిపించారు. ఒకటవ వార్డు అభ్యర్థిగా బోళ్ల గోపాల కృష్ణ,2వ వార్డు కటకం పద్మావతి, 3వ వార్డ్ కుంజ సతీష్ కుమార్,4వ వార్డు శిలగాని రాజా వినోద, 5వ వార్డ్ ఎలమందల వీణ,6వ వార్డు తోట లలితా శారద, 7వ వార్డు చాగర్ల సంతోష్ కుమార్, 8వ వార్డు ఎండి నూర్జహాన్, 9వ వార్డు షమీనా పర్వీన్, 10వ వార్డు భాస శ్రీనివాసరావు,11వ వార్డు అజ్మీరా సత్యవతి, 12వ వార్డు వేమూరి సుజాత, 13 వర్డ్ దండు సారయ్య, 14వ వార్డు గిన్నారపు రాజేష్, 15 వ వార్డు సంతోషి పాసి, 16వ వార్డు నజియా సుల్తానా, 17 వర్డ్ సిరిమల్లె రాజు, 18 వ వార్డు పాబోలు స్వాతి, 19 వ వార్డు పింగళి అనూహ్య, 20వ వార్డు పొండి రాజేష్ ఖన్నా, 21 వర్డ్ ధనాల శ్రీనివాస బాబు, 22వ వార్డు యాకుబ్ షావలి (సిపిఐ ఎంఎల్ మాస్ లైన్),23వ వార్డు కే. సారయ్య (సిపిఐ),24 వ వార్డు మన్యం మమత (సిపిఎం). ఈ విలేకరుల సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండి జబ్బార్, సిపిఎం పార్టీ నాయకులు నబి, సిపిఐ నాయకులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ హరి సింగ్ నాయక్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యదర్శి ఎస్ రంగనాథ్, మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్, పట్టణ కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, నాయకులు లక్కినేని సురేందర్, దళ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలాలతో గంజాయి హాట్స్ స్పాట్ తనిఖీలు





కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ సూచనలతో కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి హాట్స్ స్పాట్ తనిఖీలు నిర్వహించారు.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి హాట్స్ స్పాట్ గా గుర్తించబడిన ప్రదేశాలలో ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.ఈ తనిఖీలను నిర్వహించడం కోసం మత్తు పదార్థాలను కనిపెట్టే పోలీస్ జాగిలాలను ఉపయోగించడం జరిగిందని వివరించారు.ఎవరైనా గంజాయి సరఫరా చేస్తున్నట్లుగానీ, అక్రమ రవాణా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లుగానీ తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సీఐ కోరారు.

# డీఎస్పీ ఆదినారాయణకు శుభాకాంక్షలు తెలిపిన ఆటో యూనియన్ నేతలు

**– అధ్యక్షులు కనకం సూరిబాబు**

కొత్తగూడెం సూర్య,( మేజర్ న్యూస్ )– కొత్తగూడెం డీఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఆదినారాయణను ఆటో యూనియన్ ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణ ఆటో యూనియన్ నాయకులు ఆయనకు శాలువాకప్పి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో పట్టణ ప్రాంతంలో విధులు నిర్వహించిన సమయంలో ఆటో డ్రైవర్లకు అన్ని విధాల సహకరించారని, డీఎస్పీగా పదోన్నతితో తిరిగి కొత్తగూడెంకు రావడం సంతోషకరమని కనకం సూరిబాబు పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్తగూడెం ప్రాంతంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఫైనాన్స్ సంస్థల వేధింపులు, ఇన్సూరెన్స్ సమస్యలు, మెయిల్ ఐడీ తదితర ప్రధాన అంశాలను డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.ఈ సమస్యలపై డీఎస్పీ ఆదినారాయణ సానుకూలంగా స్పందించి, త్వరలో వాటిపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చినట్లు కనకం వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లంగి శ్రీనివాస్, ప్రేమ్,పాషా, శ్రీను,గంగులు, మౌల, సర్వయ్య, శోభన్, కృష్ణ, అమ్ములు, దుర్గ, శివ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి గార్డెనింగ్ కాంటాక్ట్ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

**- యూనిఫామ్, రక్షణ పరికరాలు సరఫరా చేయాలి**
**-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన**



కొత్తగూడెం సింగరేణి, సూర్య( మేజర్ న్యూస్)- సింగరేణిలో పనిచేస్తున్న వివిధ పార్కుల్లోని గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్స్,రక్షణ పరికరాలు సరఫరా చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం కాంట్రాక్ట్ కార్మికులు ఇల్లందు బంగ్లోస్ కొత్తగూడెం నందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాపర్ లు మాట్లాడుతూ సింగరేణి ఫారెస్ట్ విభాగం పరిధిలో వివిధ పార్కులలో పనిచేస్తున్న గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ఒకే రకమైన యూనిఫామ్ ను ఇచ్చేటట్లుగా కొత్తగా వచ్చే టెండర్లలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. చెట్లు నరికేటప్పుడు, హైట్ లో పనిచేసేటప్పుడు ప్రమాదాలు కు గురికాకుండా హెల్మెట్స్, సేఫ్టీ బెల్ట్స్ సరఫరా చేయాలని, గడ్డిలో చెత్తలో పనిచేసేటప్పుడు పాములు ఇతర విషపురుగుల బారిన పడకుండా ఉండడానికి బూట్లు ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెల జీతం చిట్టీలు ఇచ్చేటట్లుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, రాము, రమేషు, సాగర్, విష్ణు, అన్వర్, చంద్రశేఖర్, శివ, స్వరూప, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాస్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ నేత ఇనపనూరి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కార్పొరేట్ ఏరియాలో గల బంగ్లాస్ నందు గత 25 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్, క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు అరకొర మస్టర్లతో, చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి నెలకు కనీసం 26 మాస్టర్లు వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్మైన్స్ కాంటాక్ట్ మజ్దూర్ సంఘ్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం బంగళూరు ఏరియాలోని కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. అయితే కొన్ని కార్మిక సంఘాల నాయకులు ప్రస్తుతం పని చేస్తున్న వారిని తొలగించే ప్రయత్నం చేస్తూన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే కొత్త వారిని తీసుకువద్దని డిమాండ్ చేసారు. వారికి మెరుగైన వైద్యం,సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రతినెలా ఏడో తారీఖున జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తగూడెం కార్పొరేట్ సెక్రెటరీ ఎడ్ల రాకేష్ , సామంతల విజయ్, నాగరాజు, వెంకటేష్, సరోజ, ఎన్ రోజా, కోటేశ్వరి, దేవి, శిరీష, మంజుల, అస్లీ, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ఇన్స్పెక్టర్ జి .అశ్విని సన్మానించిన ఇల్లందు యూనిట్ కెమిస్ట్స్...



ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) - రాష్ట్రస్థాయిలో జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాదు లో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ శాన్వాజ్ ఖాసీం, జాయింట్ డైరెక్టర్ రాంధాన్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయిలో ప్రతిభా పురస్కారం అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ను ఇల్లందు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పసుమర్తి లక్ష్మణరావు, గంధం వెంకటేశ్వర్లు, జహీర్ అహ్మద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తేలుకుంట్ల రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు సంక సత్య నాగేంద్ర శ్యామ్, సహాయ కార్యదర్శి కొత్తూరు రామారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబోజు సాలయ్య లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ తేలు కుంట్ల రజినీకాంత్ దంపతులు శాల్వతో సత్కరించారు.. అనంతరం అసోసియేషన్ బాధ్యులు మెమొంటో అందజేశారు.

## గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన. సర్పంచులు




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లోఉపాధి హామీ పనులు ఆయా సర్పంచులు మంగళవారం ప్రారంభించినట్లుఇ జి ఎస్. ప్రాజెక్టు అధికారి. శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. 36 గ్రామ పంచాయతీ లలో 2200 మంది, పనుల కు హాజరు అవుతున్నారని తెలిపారు.ఇంకా గ్రామాలలో ఖాళీగా ఉన్న వారు అందరూ పనులకు హాజరు కావాలని కోరారు.సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది , పనికి వచ్చిన వారికి, పనులు చూపించుటకు సిద్ధంగా ఉన్నారన్నారు. రోడ్డు నిర్మాణ పనులు, మట్టి కట్టలు, నీటి కుంటలు, కొన్ని చెరువు ల పూడిక తీత పనులు ,నర్సరీ పనులు జరుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 36 గ్రామపంచాయతీలో సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## జేపీసీ సదస్సును జయప్రదం చేయండి

**-కార్మిక సంఘాల జేఏసీ పిలుపు**



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో ఫిబ్రవరి 12న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈ నెల 6 న టేకులపల్లి జేఏసీ ఆధ్వర్యంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు డి ప్రసాద్ .కడుదుల వీరన్న, జరుపుల సుందర్, గుగులోత్ రామచందర్ కోరారు.మంగళవారం టేకులపల్లి లో జరిగిన జేఏసీ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు బడా పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి దేశ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే కోడులను ఉపసంహరించుకొనే వరకు కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా 6న జరుగు సదస్సుకు సింగరేణి గ్రామపంచాయతీ హమాలీ, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు ఇంకా తదితర సంఘటిత అ సంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోడ మంచ, జినక ప్రసాద్, అయిత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో నాటు సార పట్టివేత

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని కొత్తతండ, బొమ్మనపల్లితండ, బిల్లుడు తండ, లచ్య తండ, టేకులపల్లి గ్రామాలలో కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం నాటు సారా అమ్మకాలపై దాడులు చేసినట్లు మంగళవారం తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ. గౌతమ్ కథనం ప్రకారం. టేకులపల్లి మండలంలో చేసిన దాడులలో నాటు సారా స్వాధీనం చేసుకొని మహిళల మీద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్, పార్ధసారధి పాల్గొన్నారు.



# బీసీ కులాల జేఏసీ ఉద్యమం మేరకే బీసీలకు అధిక టికెట్లు

- బిఆర్ఎస్ లోకి ఆహ్వానించినా తాము వెళ్ళలేదు
- బీసీ అభ్యర్థులు ప్రచారంలో జేఏసీ లోగో వాడుకోవచ్చు
- తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ బీసీ జేఏసీ 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేసిన ధర్నాలు, ఢిల్లీ స్థాయిలో మెమోరండం లు సమర్పించడం మూలంగానే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు అధిక శాతం సీట్లను కేటాయించారని బిసి జేఏసీ తెలంగాణ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు స్థానిక ఏక్తా హౌస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని 24 వార్డుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పాదయాత్రలు నిర్వహించామని, ప్రశ్నించే నాయకత్వం బీసీ ప్రజల్లో రావాలని, అనాడే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందుతారని అన్నారు. తన జీవిత భాగస్వామి మడత రమ ఇల్లందు మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో ప్రభుత్వం తో పోట్లాడి రూ 120 కోట్లు నిధులు తెచ్చామని, ఆనాటి అభివృద్ధి ఇప్పటికీ కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ను కోరినప్పటికీ వారు ఇవ్వలేదని, టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తామన్న తాము వెళ్లలేకపోయామని అన్నారు. మున్సిపాలిటీలో అవినీతి పాలనను పారద్రోలి ఎన్నికల్లో మంచి స్వభావం కలిగి, పట్టణాన్ని అభివృద్ధి చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. ఎనిమిదవ వార్డు నుండి మడత రమ బిఆర్ఎస్ పేర నామినేషన్ వేసిందని, విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లగా ఆ పార్టీ నాయకులు పోటీలో ఉండాలని కోరినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, నిరాకరించినందుకు క్షమించాల్సిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో వెంకట్ గౌడ్ సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ, ఏక్తా హౌస్ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, రాజేందర్, మునఫ్ తదితరులు ఉన్నారు.

# ఒకటో వార్డు బిజెపి అభ్యర్థి వినూత్న ప్రచారం



ఇల్లందుఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోనివి ఒకటో వార్డు అభ్యర్థి శని శివకృష్ణ మోకాళ్ళ తో నడుస్తూ నూత్న రీతిలో ప్రచారం ప్రారంభించారు. శివశంకర్ మంగళవారం ఉదయం సత్యనారాయణపురం లోని రామాలయంలో పూజలు నిర్వహించి మోకాళ్ల పైన తిరుగుతూ ఓటు అభ్యర్ధించారు. ఈ సందర్భంగా ప్రజలను ఓట్లు అడుగుతూ కేంద్రప్రభుత్వ పథకాలు వివరిస్తూ, పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే అని కాబట్టి బీజేపీ పార్టీకి ఓటేసి నన్ను గెలిపిస్తే ఇల్లందు పట్టణ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, ఇల్లందు మున్సిపల్ ఎన్నికల కన్వీనర్,దోమల మహేశ్వర్, కన్వీనర్ గోపికృష్ణ,డికె,శ్రీనివాస్, వార్డు పెద్దలు బోడపాటి శ్రీనివాస్,కో కన్వీనర్ లు సేనాపతి మురళీ కృష్ణ, రేవల్ల సందీప్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 'శ్రీశ్రీశ్రీ సాతి భవాని'ల మహాజాతర

- కన్నుల పండువగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన
- భక్తిశ్రద్ధలతో భోగ్‌బండారో, హోమాలు
- ఈనెల 9వ తేదీ వరకు కొనసాగనున్న మహాజాతర ఉత్సవం
- మహాజాతరలో హిందూ సమాజం పాల్గొని విజయవంతం చేయాలి

బంజారాల జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్





**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)** – బంజారాల ఆరాధ్యదైవాలు అయిన శ్రీశ్రీశ్రీ సాతి భవాని అమ్మవార్ల మహాజాతర ఉత్సవం ఎంతో వైభవంగా ప్రారంభమైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం బావోజీతండా గ్రామ పంచాయతీ, శేఖరంబంజర గ్రామంలోగల 'శ్రీ జగదాంబ మేరామా, సంత్ సేవాలాల్ మహరాజ్' దేవస్థానం ప్రాంగణంలో మంగళవారం నుండి ఈనెల 9వ తేదీ వరకు వారం రోజులపాటు జరగనున్న మహాజాతర సందర్భంగా తొలిరోజు అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా జరిగింది. బంజారాల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ శంకర్‌నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్‌ల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ మహాజాతరలో భాగంగా సాధు సంత్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోగ్‌బండారో, హోమాలు, అభిషేకాలు నిర్వహించి మత్రాల్ భవాని, మేరామా జగదంబ భవాని, జ్వాల్ప భవాని, తుల్జా భవాని, ద్వాలంగళ్ భవాని, హింగ్లా భవాని, కేంకాళి భవాని అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠాపన చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతోపాటు మహబూబాబాద్, ఖమ్మం, ములుగు జిల్లాల నుంచి సాధు సంత్‌లు, బంజారా ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఈ మహాజాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో కొలుచుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరునాయక్ మాట్లాడుతూ ప్రత్యేకమైన సంస్కృతి, భాష, ఆచారాలతో కూడిన బంజారా సమాజం తరతరాలుగా మంత్రాల్ భవానీ, కేంకాళి భవానీ, హింగ్లా భవానీ, మేరామా జగదాంబ భవానీ, తుల్జా భవానీ, జ్వాల్ప భవానీ, ద్వాలంగళ్ భవానీగా ప్రసిద్ధి చెందిన ఏడుగురు భవానీ దేవతలను పూజిస్తున్నట్లు చెప్పారు. అక్క చెల్లెల్లు అయిన ఈ ఏడుగురు దేవతలను కలిపి 'సాతి భవాని'గా పిలుచుకుంటారన్నారు. వీరిలో పెద్ద భవాని అయిన తుల్జ భవాని యావత్ హిందూ సమాజంచే శక్తిపీఠంగా విరాలజిల్లుతూ పూజలందుకుంటున్నారు. ఛత్రపతి శివాజి మహరాజ్ కాలంలో ఆయనకు తుల్జభవాని అమ్మవారు స్వయంగా ఖడ్గం అందించారని, ఆ ఖడ్గం ద్వారా ఛత్రపతి శివాజి అనేక యుద్ధాల్లో విజయం సాధించినట్లు చరిత్ర చెబుతుందని గుర్తుచేశారు. బంజారాల సంస్రృతి, సంప్రదాయాలలో అంతర్భాగంగా ఉన్న ఏడుగురు దేవతలను ఉత్తరభారతదేశంలోని గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పూజిస్తూ ఆయా దేవతల కరుణాకటాక్షాలను పొందుతారని చెప్పారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఏడుగురు అమ్మవార్లను ఒకేచోట ప్రతిష్ఠించి పూజించి మహాజాతర నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ మహాజాతరకు బంజారాలతోపాటు హిందూ సమాజం అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.





